




PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 117, పేజీలు - 08
గురువారం, అక్టోబర్ 2, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## మేడిగడ్డ పునరుద్ధరణపై
# సర్కార్ ఫోకస్

**- కాళేశ్వరం ప్రాజెక్టుపై కీలక నిర్ణయం**
**- టెండర్లు వేయడానికి 15 వరకు గడువు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు, గత ఏడాది అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో తీవ్ర సంక్షోభంలో పడింది. ఈ ఒక్క ఘటన కాళేశ్వరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. అంతేకాకుండా రాజకీయ దుమారానికి కారణమైంది. సీబీఐ విచారణకు దారి తీసింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు కుంగిన ఆ దృశ్యం రాష్ట్ర ప్రజలకు ఇంకా కళ్ల ముందు మెదులుతూనే ఉంది కదా. కేవలం మేడిగడ్డ మాత్రమే కాదు. కాళేశ్వరం ప్యాకేజీలో భాగమైన అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీల్లోనూ భారీగా సీపేజీలు (నీరు లీకవ్వడం) బయటపడ్డాయి. ఈ మూడు బ్యారేజీలకు తాత్కాలికంగా రిపేర్లు చేసినప్పటికీ, వీటిలో నీటిని నిల్వ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణపై అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది.

**- ఎన్డీఎస్ఏ సూచనల మేరకే డిజైన్ల తయారీ**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతు పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తాజాగా దృష్టి



సారించింది. ఈ మొత్తం ప్రక్రియను నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన సూచనల మేరకు చేపట్టాలని నిర్ణయించారు. ఈ బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన డిజైన్లు, డ్రాయింగులు సిద్ధం చేసేందుకు ప్రభుత్వం కాంట్రాక్టు సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ టెండర్ ప్రకటన జారీ చేసింది.

**- నిపుణుల నివేదిక ఏమి చెప్పింది.?**

మేడిగడ్డ కుంగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖ రాసింది. దాని ఆధారంగా, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీకి సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహించారు. ఆ కమిటీ గతేడాది మే నెలలోనే ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఆ నివేదికలో బ్యారేజీల నిర్మాణం, డిజైన్లు, నాణ్యత, నిర్వహణ సహా అనేక వైఫల్యాలున్నట్లు స్పష్టంగా గుర్తించింది. ఆ నివేదిక ఇచ్చిన అత్యంత ముఖ్యమైన హెచ్చరిక ఏమిటంటే: ఈ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి వీల్లేదని, ఒకవేళ అలా చేస్తే మరింత నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. అంతేకాకుండా, బ్యారేజీల పునరుద్ధరణ కోసం పాటించాల్సిన కొన్ని డిజైన్లు డ్రాయింగ్స్ ను కూడా ఈ కమిటీ సూచించింది.

**- టెండర్ ప్రక్రియలో కీలక వివరాలు**

ప్రస్తుతం, రాష్ట్ర నీటిపారుదల శాఖ ఆ నిపుణుల కమిటీ సూచనల మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీల పునరుద్ధరణ, రెస్టోరేషన్ డిజైన్ల కోసం ప్రసిద్ధ డిజైన్ ఏజెన్సీల నుంచి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను ఆహ్వానించింది. ప్రతిపాదనలను సమర్పించడానికి గడువు ఎప్పుడంటే: ఆసక్తి ఉన్న డిజైన్ ఏజెన్సీలు తమ ప్రతిపాదనలను సీల్ చేసిన కవర్లలో అక్టోబర్ 15వ తేదీ

2లో..

## వ్యక్తిత్వ వికాసంతోనే
# దేశ నిర్మాణం

**- అదే ఆర్ఎస్ఎస్ మార్గం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనేది కేవలం ఒక సంస్థ కాదని, వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే ఒక మహోన్నత శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'నేను' అనే అహాన్ని వీడి 'మనం' అనే సామూహిక భావన వైపు నడిపించే స్ఫూర్తిదాయక ప్రయాణమే సంఘ్ అని ఆయన అభివర్ణించారు. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కు ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటి లక్ష్యం ఒకటేనని, అదే 'జాతికే ప్రథమ స్థానం' అని స్పష్టం చేశారు. ఏ రెండు అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని ఆయన పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణం అనే బలమైన సంకల్పాన్ని తీసుకున్నారని మోదీ గుర్తుచేశారు. ప్రతి పౌరుడిలో దేశం పట్ల బాధ్యత పెరిగినప్పుడే దేశం బలోపేతం అవుతుందని ఆయన విశ్వసించారని తెలిపారు. అందుకే వ్యక్తి వికాసానికి ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. నేటికీ సంఘ్ శాఖల్లో ఈ వ్యక్తిత్వ నిర్మాణ ప్రక్రియ కనిపిస్తుందని, ఇవి శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలకు దోహదపడే పవిత్ర వేదికలని ప్రధాని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో డాక్టర్ హెడ్గేవార్ సహా ఎందరో సంఘ్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా సంఘ్ పై

2లో..

## తుగ్లక్ పాలన పోయింది..
# ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

**- విజయనగరం జిల్లా పేదల సేవలో చంద్రబాబు**

- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చాం
- ప్రపంచస్థాయి కంపెనీలకు కేంద్రంగా విశాఖను తయారుచేస్తాం
- రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- పేదల సేవలో' భాగంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం

**విజయనగరం (ప్రశ్న న్యూస్)** ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు.

2లో..

## కేసీఆర్ పాలనతో
# తగ్గిన రైతుల ఆత్మహత్యలు

**- ఇవి మాటలు కాదు, కేంద్రం చెప్పిన లెక్కలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 2014లో 1347 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా, 2023 నాటికి ఆ సంఖ్య కేవలం 56కి పడిపోయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పాలనతో ఇది సాధ్యమైందని, 2014లో రైతు ఆత్మహత్యలలో తెలంగాణ దేశవ్యాప్తంగా రెండో స్థానంలో ఉన్నప్పటికీ, 2023 నాటికి 14వ స్థానానికి పడిపోయిందన్నారు. దేశ వ్యాప్తంగా 2023లో 10,786 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా, అందులో తెలంగాణ రాష్ట్రం వాటా కేవలం 0.51% మాత్రమే అని కేంద్ర గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు.

**- కేసీఆర్ పాలనలో 95.84% తగ్గుదల**



ఈ 10 సంవత్సరాల్లో కేసీఆర్ సీఎంగా

2లో..

## వికీపీడియాకు పోటీగా మస్క్ 'గ్రోకిపీడియా'

**- మస్క్ ఏఐ స్టార్టప్ ఎక్స్ఏఐ ఆధ్వర్యంలో దీని రూపకల్పన**

Grokipedia

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** టెక్నాలజీ ప్రపంచంలో సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఎలాన్ మస్క్, మరో కీలక ప్రకటనతో ముందుకొచ్చారు. ప్రముఖ ఆన్‌లైన్ విజ్ఞాన సర్వస్వం (ఎన్‌సైక్లోపీడియా) వికీపీడియాకు పోటీగా,

2లో..

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓట్లు అడిగే అర్హత లేదు

**- 2028లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం**

2లో..



# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత
- రెండు నెలలు ఆగి ఎన్నికలు పెడితే వచ్చే నష్టమేంటని ప్రశ్న
- కోర్టులను ఈటల తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే తమ పోరాటమని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు

2లో..



## చంద్రబాబూ చరిత్ర హీనుడిగా
# మిలిగిపోతావు

**- వైఎస్ జగన్ సంచలన ట్వీట్**


**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే ఉద్దేశం ఏ కోశానా మీలో కనిపించడం లేదని ట్విట్టర్‌లో సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే,

2లో..



## సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది

**- రక్షణ బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతోందని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం ఆందోళనకరంగా పెరుగుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డిఫెన్స్ అకౌంట్స్ డిపార్టుమెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, భారత రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేయడానికి ఒక వినూత్నమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించనున్నట్లు వెల్లడించారు. యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం పెరగడంపై రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికతలు

2లో..

## నో రెడ్ బుక్..
# మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ ఒక్కటే

**- పదవీ బాధ్యతలు తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కొత్త పోలీస్ డైరెక్టర్ జనరల్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ ఉదయం లక్డీకపూల్ కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఛార్జ్ తీసుకున్నారు. అనంతరం అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) మహేష్ భగవత్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి

2లో..



# హెచ్ఎండీఏలో పరిపాలన వికేంద్రీకరణ

**- 11 జిల్లాలు, 104 మండలాలకు విస్తరణ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధి విస్తరించనున్న నేపథ్యంలో పరిపాలనలో వేగం, పారదర్శకత పెంచడానికి కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు కేంద్రీకృతంగా ఉన్న పరిపాలనా వ్యవస్థను వికేంద్రీకరణ దిశగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే సంస్థ పరిపాలనా తీరును అధ్యయనం చేసి, నివేదిక ఇచ్చేందుకు తాజాగా

3లో..

hmda Growing Global

# మేడిగడ్డ పునరుద్ధరణపై సర్కార్ ఫోకస్

మధ్యాహ్నం 3 గంటలలోపు సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి సమర్పించాలి.

**- ఎప్పుడు కవర్లు ఓపెన్ చేస్తారు.?**

అదే రోజు సాయంత్రం 5 గంటలకు జలసౌధ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ కవర్లు ఓపెన్ చేస్తామని నీటిపారుదల శాఖ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఈ ప్రక్రియలో ఎంపికైన ఏజెన్సీలు ఎన్డీఎస్ఏ కమిటీ సూచనల మేరకు మాత్రమే బ్యారేజీల పునరుద్ధరణ డ్రాయింగులు, డిజైన్లు సిద్ధం చేయాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. పూర్తి వివరాలను ఆ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచినట్టు తెలుస్తోంది. బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగులు సిద్ధమైతేనే అసలు రిపేర్ పనులు ప్రారంభమవుతాయి. ఈ అక్టోబర్ 15 గడువు తరువాత, కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాలు, పనుల ప్రణాళికలు వెల్లడవుతాయి.

# వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం

అనేక దాడులు, కుట్రలు జరిగాయని ఆయన అన్నారు. సంస్థను అణచివేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, కానీ వాటన్నింటినీ సంఘ్ ఎదుర్కొని నిలబడిందని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా స్వయంసేవకులు ఎన్నడూ ద్వేషానికి ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కేసీఆర్ పాలనతో తగ్గిన రైతుల ఆత్మహత్యలు

బీఆర్ఎస్ పాలనలో రైతు ఆత్మహత్యలు 95.84% తగ్గాయి. ఇది మాటలు మాత్రమే కాదు, అధికారిక గణాంకాలు, కేసీఆర్ హయాంలో రైతుల ప్రగతిని నిరూపించే వాస్తవాలని హరీష్ రావు తెలిపారు. రైతులకు అందించిన సంక్షేమ పథకాల ఫలితంగా రాష్ట్రం వ్యవసాయరంగంలో ఘన విజయాలు సాధించింది.

**- తమ పథకాలు రైతుల జీవితాలు మార్చాయన్న హరీష్ రావు**

రుణమాఫీ: రైతులకు రుణమాఫీ పథకం ధీమాను ఇచ్చింది, మున్ముందు సాగు చేయడానికి నమ్మకాన్ని ఏర్పరచింది.
రైతు బంధు: రైతులకు నేరుగా ఆర్థిక సహాయం చేయడం, వ్యవసాయ రంగానికి ఊతమిచ్చింది.
రైతు బీమా: రైతుల జీవితానికి, వ్యవసాయానికి గట్టి భరోసా ఇచ్చింది.
24 గంటల ఉచిత విద్యుత్తు: సాగునీటి కోసం 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించడం రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది.
పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం: రైతులకు పంట కొనుగోళ్లలో వారిలో ప్రోత్సాహం, అధిక ధరలను అందించడం ఆయా పంటలకు అధిక ఆదాయం తీసుకొచ్చాం.
కాళేశ్వరం ప్రాజెక్టు: సాగునీటి కొరతను తగ్గించడంలో కీలకంగా మారిన వరప్రదాయని.
మిషన్ కాకతీయ: చెరువుల పునరుద్ధరణతో నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం సాధ్యమైంది.
భూగర్భ జలాలు: జల వినియోగాన్ని పెంచి, సాగులో పునరుద్ధరణ తీసుకొచ్చింది.

**- ఉమ్మడి తెలంగాణలో పాలన - రైతులకు తీవ్ర నష్టం**

ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ పాలనలో సాగు విధ్వంసమైంది. వలసల దుస్థితి, ఎల్లప్పుడూ కరువే, రైతుల ఆత్మహత్యలు పెరగగా.. కేసీఆర్ పాలనలో సాగు రంగం మలుపు తీసుకుంది. అప్పటివరకు సాగు సమస్యతో బాధపడుతున్న రైతుల జీవితంలో వెలుగులు తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.

**- ఆహార ఉత్పత్తి లో దేశానికే ఆదర్శం**

బీఆర్ఎస్ సంక్షేమ పథకాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అన్నదాతల ప్రయోజనాలు, పంట ఉత్పత్తులతో దేశానికి ఆదర్శంగా నిలిచింది. తెలంగాణను "అన్నపూర్ణ"గా మార్చిన కేసీఆర్, ఇప్పుడు దేశం మొత్తంలో రైతుల సంక్షేమానికి తీసుకున్న చర్యల ద్వారా ఆదర్శంగా నిలిచారని హరీష్ రావు వివరించారు. కేసీఆర్ పాలనలో రైతులకు ఏమి చేసిందో తెలిపే పథకాలు ఇవి. కానీ కాంగ్రెస్ కు మాత్రం "ఓటు బంధం" మాత్రమే అన్నట్లుగా రైతులను మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనతో దగ్గిన రైతుల ఆత్మహత్యలు, నేడు కాంగ్రెస్ పాలనతో భారీగా పెరిగాయని అన్నదాతల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# వికీపీడియాకు పోటీగా మస్క్ 'గ్రోకిపీడియా'

అంతకంటే మెరుగైన ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నట్లు తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. 'గ్రోకిపీడియా' పేరుతో రానున్న ఈ కొత్త ఆన్‌లైన్ ఎన్‌సైక్లోపీడియాను తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఎక్స్ఏఐ అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వికీపీడియాతో పోలిస్తే మరింత విశ్వసనీయమైన, పారదర్శకమైన, కచ్చితమైన సమాచారాన్ని అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని మస్క్ పేర్కొన్నారు. తన సంస్థ అభివృద్ధి చేసిన గ్రోక్ ఏఐ టెక్నాలజీని ఈ ప్లాట్‌ఫామ్‌లో వినియోగించనున్నారు. విశ్వాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు ఆయన వివరించారు. మానవాళికి కృత్రిమ మేధస్సును ప్రయోజనకరంగా మార్చాలన్న తన ఆశయానికి అనుగుణంగానే గ్రోకిపీడియా ఉంటుందని భావిస్తున్నారు. అయితే, ఎలాన్ మస్క్ ప్రకటనపై ఇంటర్నెట్‌లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు నెటిజన్లు ఆయన ప్రయత్నాన్ని స్వాగతిస్తుండగా, మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. సమాచారం కోసం గ్రోక్ ఏఐ ఇప్పటికే వికీపీడియా డేటాను ఎక్కువగా వాడుకుంటున్నప్పుడు, గ్రోకిపీడియా అంతకంటే ఎలా మెరుగ్గా ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో, గ్రోకిపీడియా రాకతో ఆన్‌లైన్ సమాచార ప్రపంచంలో ఎలాంటి మార్పులు వస్తాయోనని టెక్ నిపుణులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓట్లు అడిగే అర్హత లేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 2028లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన స్పష్టం చేశారు.

కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిందను కేంద్రంపై నెట్టడం సరికాదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

ఆమోదం పొందే వరకు కేవలం రెండు నెలలు ఆగి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు జీవో ఇచ్చి, మరోవైపు తమ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించారని, ఈ విషయం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైందని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామాల్లో లేని సామాజికవర్గాలకు కూడా రిజర్వేషన్లు కేటాయించడం గందరగోళానికి దారితీస్తోందని అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను బయటపెడితే రిజర్వేషన్ల కేటాయింపులో స్పష్టత వస్తుందని కవిత సూచించారు.ఇదే సమయంలో, స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపైనా కవిత తీవ్రంగా స్పందించారు. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించేలా ఈటల మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలు సొంతమా లేక పార్టీవి చెప్పించారా అని నిలదీశారు. ఈ వ్యాఖ్యల పట్ల ఈటల రాజేందర్ బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి గెజిట్ విడుదల చేసిందని ఆరోపించారు. అయితే, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో సీఎం పాల్గొనడాన్ని ఆమె స్వాగతించారు. ఈ సందర్భంగా, తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేయడం గమనార్హం.

# చంద్రబాబూ చరిత్ర హీనుడిగా మిలిగిపోతావు

కనీసం మీకు చీమకుట్టినట్టైనా లేదు. అనేక ప్రాంతాలు సాగునీరు, తాగునీరు లేక ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉన్నాసరే మీరెందుకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు? రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన స్థానంలో ఉన్న మీరే, రాష్ట్రాన్ని ఈ రకంగా దెబ్బతీస్తుంటే ఎలా? రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే మీకెందుకు ఆ పదవి అని ప్రశ్నించారు. గతంలో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కృష్ణాజలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 1995లో ఆల్మట్టి ఎత్తు 509.016 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు నీటిని నిల్వ చేయడానికి అవసరమైన పనులు, స్పిల్‌వే సహా, గేట్ల నిర్మాణ పనులు జరుగుతుంటే అప్పట్లో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నా, మీ ఎంపీల బలంమీదే అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉన్నా, 1995–2004వరకూ కేంద్రంలో చక్రం తిప్పినట్టుగా మీకుమీరే గొప్పలు చెప్పుకున్న కాలంలో, మీకున్న రాజకీయబలాన్ని రాష్ట్ర ప్రయోజనాలకోసం వాడలేదన్నది నిజమే కదా? సుప్రీంకోర్టు ఆదేశాలతో 519 మీటర్లకు పరిమితం అయినా, చివరకు మీ హయాంలోనే తాను కోరుకున్న స్థాయిలో ఆల్మట్టి స్పిల్‌వే సహా గేట్లు పెట్టేందుకు అవసరమైన పనులు కర్ణాటక ప్రభుత్వం పూర్తిచేసిందన్నారు.గడచిన రెండున్నర దశాబ్దాలుగా, వర్షాభావం నెలకొన్న సంవత్సరాల్లో ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో కృష్ణాజలాలపై ఆధారపడ్డ ప్రాంతాలు ఎంతగా దెబ్బతింటున్నాయో, తాగునీరు లేక ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ మీ వైఫల్యాల పుణ్యమే కదా చంద్రబాబుగారూ? ఇప్పుడు మళ్లీ, మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే, మళ్లీ ఆల్మట్టి లో 519 మీటర్ల నుంచి 524.256 మీటర్ల కు పెంచి నీటిని నిల్వ చేయడానికి కర్ణాటక ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధమయ్యింది. నీటినిల్వ సామర్థ్యాన్ని 129.72 టీఎంసీల నుంచి ఏకంగా 279.72 టీఎంసీలకు పెంచాలని నిర్ణయం తీసుకోవడమే కాదు, దీనికోసం రానున్న 3 ఏళ్లలో రూ.70వేల కోట్లు ఖర్చు చేయాలని నిశ్చయించింది. ఇంత జరుగుతున్నా మీలో కదలిక కనిపించడంలేదు చంద్రబాబుగారూ? ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వంలో మీరు చక్రం తిప్పుతున్నారని మీరు, మీ ఎల్లోమీడియా రోజూ ప్రచారం చేసుకుంటున్నారు. పైగా మీ ఎంపీల బలంమీదే కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉందన్న మాటకూడా వాస్తవమే. మరి అలాంటప్పుడు మీకున్న రాజకీయ బలాన్ని ఉపయోగించి, ఒత్తిడి తెచ్చి తద్వారా పనుల నిలుపుదలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదేశాలు ఎందుకు ఇప్పించలేకపోతున్నారు? కర్ణాటక మంత్రివర్గం సెప్టెంబరు 16న నిర్ణయం తీసుకుంటే ఇప్పటివరకూ మీరెందుకు స్పందించడంలేదు? అసలు రాష్ట్రం అంటే మీకు పట్టింపు ఉందా? లేదా? చెప్పాలన్నారు.మరోవైపు జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన కృష్ణా జలవివాద ట్రైబ్యునల్ (కేడబ్ల్యూడీటీ–2) ముందు రాష్ట్రం తరఫున వినిపిస్తున్న వాదనలు అత్యంత బలహీనంగా ఉన్నాయి. కృష్ణా నదిలో 75శాతం నీటిలభ్యత ఆధారంగా చేసిన కేడబ్ల్యూడీటీ–2 తీర్పు అమల్లోకి వస్తే, రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతుంది. ఆ స్థాయిలో నీటి లభ్యత పరిగణలోకి తీసుకున్న పరిస్థితుల్లో, దాన్ని ప్రామాణికంగా తీసుకుని కేటాయింపులు చేయడం వల్ల రాష్ట్రానికి ఊహించని విధంగా నష్టం జరుగుతుంది. కరువు వస్తే రాష్ట్రమే భరించాలి, ఎలాగూ దిగువ రాష్ట్రం మనదే కాబట్టి వరద వచ్చినా రాష్ట్రమే ఆ నష్టాన్ని భరించేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రతికూల పరిస్థితులు మరింత తీవ్ర రూపం దాలుస్తాయి. దీన్ని గుర్తించి, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం 2023 అక్టోబరులోనే పిటిషన్ దాఖలు చేసి, న్యాయపోరాటాన్ని ప్రారంభించింది. కాని మీరు ఇప్పుడు సమర్థవంతంగా వాదనలు వినిపించి, రాష్ట్ర హక్కులను కాపాడ్డంలో చిత్తశుద్ధి చూపడంలేదని మండిపడ్డారు. చంద్రబాబుగారు మీరు ఇప్పటికైనా మేలుకోండి. కేంద్రంలో ఎంపీల సంఖ్యాపరంగా మీకున్న బలాన్ని ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి. ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవడంతోపాటు, కేడబ్ల్యూడీటీ–2 విచారణపై దృష్టిపెట్టి, సమర్థవంతమైన వాదనలు వినిపించండి. లేదంటే భావితరాల మనసుల్లో చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హెచ్చరించారు.

# సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది

సంవత్సరాల తరబడి పరిశోధన మరియు అభివృద్ధి ఫలితంగా రూపొందించబడినవని ఆయన పేర్కొన్నారు. మనం కూడా ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారుతున్నాయని, దేశ భద్రతా అవసరాలు కూడా పెరుగుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ కారణంగానే రక్షణ బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతోందని ఆయన అన్నారు. బడ్జెట్ పెరుగుతున్నందున, దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత కూడా రెట్టింపు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. దేశీయ సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నిధులను పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

## నో రెడ్ బుక్..మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ ఒక్కటే

వివరించారు. తెలంగాణలో ఇటీవల సంభవించిన సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో శివధర్ రెడ్డి కొత్త డీజీపీగా అపాయింట్ అయిన విషయం తెలిసిందే. విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పోలీసులకు ఇదొక స్టాండర్డ్ ప్రొటోకాల్ అని గుర్తు చేశారు. అంతర్గతంగా ప్రతి ఒక్క పోలీస్ కానిస్టేబుల్ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని సూచించారు.అలాగే– పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని శివధర్ రెడ్డి తెలిపారు. చాలినంత మంది పోలీసులు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల అమలు మరింత మెరుగుపడుతుందని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపైనా కొంత వరకు ఒత్తిడి తగ్గుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి శివధర్ రెడ్డి మాట్లాడారు. దీనికి తాము సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికలను గ్రామస్థాయిలో సజావుగా నిర్వహించడానికి పోలీస్ వ్యవస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో తమకు బలమైన పోలీస్ నెట్ వర్క్ ఉందని చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తామని అన్నారు.మావోయిస్టు కదలికల గురించీ శివధర్ రెడ్డి ప్రస్తావించారు. ఇటీవలి కాలంలో మావోయిస్టు నాయకులు సాయుధ పోరాట మార్గాన్ని విడిచిపెట్టడానికి సుముఖత వ్యక్తం చేస్తోన్నారని, లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా సహాయక సహకారాలను అందిస్తామని అన్నారు. మావోయిస్టుల సిద్ధాంతం ఆచరణలో విఫలమైందని చెప్పారు. ఆధునికీకరణ, పోలీసు చర్యలతో పాటు పునరావాస కల్పన ద్వారా తీవ్రవాదాన్ని ఎదుర్కోవచ్చని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాకూ శివధర్ రెడ్డి హెచ్చరికలు చేశారు. నిర్మాణాత్మక, సద్విమర్శలు చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని అన్నారు. కట్టుబాట్లు దాటి, హద్దులు మీరి ప్రవర్తించితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ వార్తలు వ్యాప్తి చేసే వారినీ వదలిపెట్టబోమని చెప్పారు. వేరొకరి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, ఇష్టానుసారంగా పోస్టులు పెడితే తప్పకుండా చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. తమకు పింక్, బ్లూ, రెడ్ బుక్ వంటివేవీ ఉండవని, తెలిసిందంతా ఖాకీ బుక్ మాత్రమేనని శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ ఖాకీ బుక్ లో సీఆర్పీసీ, బీఎన్ఎస్, చట్టాల గురించి ఉంటుందని, తాము దానినే అనుసరిస్తామని పేర్కొన్నారు. మిగతా బుక్ లతో తమకు సంబంధం ఉండబోదని వ్యాఖ్యానించారు.

# తుగ్లక్ పాలన పోయింది..

## ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

'పేదల సేవలో' భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం, దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేశామని అన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 63,50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**- పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం**

గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే రద్దు చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 'లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ.30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ.75 చేశాను. 2014లో రూ.1000, తర్వాత రూ.2000 వేలకు పెంచానని ముఖ్యమంత్రి అన్నారు.

**- దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే**

మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంతో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు వివిధ రకాల పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లు మాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

**- మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం**

సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లను 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకం వల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు10 కోట్ల ప్రయాణాలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్ లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీ శక్తి కోసం ఖర్చు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**- ఈనెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం**

డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్ లో మొదటి హామీ మెగా డీఎస్సీ. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**- 2029 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు**

2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. అందరికీ రూ.2.5 లక్షలు మేర ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63 కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు రూ.25 లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దాదాపు రూ.8 వేల కోట్లు తగ్గుతుంది. అయినప్పటికీ జీఎస్టీ 2.0ను స్వాగతిస్తూ శాసన సభలో తీర్మానం చేశాం. కారణం...పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం కలుగుతుంది అనేది మా ఆలోచన. కొత్త శ్లాబుల వల్ల ప్రతి కుటుంబానికి...ప్రతినెలా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుంది అని ముఖ్యమంత్రి తెలిపారు.

**భవిష్యత్ లోనూ కరెంటు చార్జీలు పెంచబోం**

ఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. 'సమర్థ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. గత ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. నవంబర్ నుంచి యూనిట్ కు 13 పైసలు తగ్గుతాయి. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు గరిష్టంగా రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది**

ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. 'ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే భోగాపురం




ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. గత పాలకుల వల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. 2026 ఆగస్టు నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. విజయనగరం పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లా. వంశధార, నాగావళి, తోటపల్లి, తారకరామ తీర్థసాగర్ సహా అనేక ప్రాజెక్టులు మేమే ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడం వల్ల నీటి ఎద్దడి తీరుతుంది. రూ.25 కోట్ల వ్యయంతో సార్వగడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలోగా పూర్తిచేసి నీరు అందిస్తాం. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తాం. శాసనాపల్లికి హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేస్తాం. మర్రివలస నుంచి గజపతినగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. అటు విశాఖ నగరానికి టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి సమీపంలోనే ట్రైబల్ యూనివర్సిటీ కూడా నిర్మాణమవుతోంది. రూ.1.47 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుంది అని ముఖ్యమంత్రి తెలిపారు.

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం**

గతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, సభకు వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని ముఖ్యమంత్రి అన్నారు. 'గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చింది. కొన్ని పార్టీలకు మంచి పనులు చేయడం రాదు. ఇతరులు చేస్తే తట్టుకోలేరు. అడుగడుగునా అడ్డుకునే కుట్రలు చేస్తారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తారు. అలాంటి వారి ఆటలు సాగవు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే అదే వారికి చివరిరోజవుతుంది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**శ్రీవారి ఆశీస్సులతో ముందుకు**

నాపై 24 క్లైమోర్ మైన్స్ పేల్చితే, సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామే ప్రాణభిక్ష పెట్టాడు. ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లోనూ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రాణదానం ట్రస్ట్ కింద రూ.688 కోట్ల నిధులను సమీకరించి తిరుపతిలో ఉండే ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం. రాష్ట్రంలో 17 లక్షల శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయంటే అందులో సేవకుల కృషి కూడా ఉంది. విదేశాల్లో ఉంటున్న మన తెలుగు డాక్టర్లు ఓ వారం రోజులు తిరుపతిలో పేదలకు వైద్యం చేసి శ్రీవారి దర్శనం చేసుకోమని నేను పిలుపునిచ్చాను. దేశవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మిస్తున్నాం. అలాగే మసీదులు, చర్చిలు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# అనంతశక్తి స్వరూపిణి, చిద్రూపిణి పరదేవత శ్రీరాజరాజేశ్వరీ దేవి

## (శరన్నవరాత్రులలో చివరి రోజు శ్రీరాజరాజేశ్వరీ దేవి అలంకారం)



శరన్నవరాత్రులలో ఆశ్వయుజ శుద్ధ దశమి (విజయ దశమి) రోజున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవిరూపంలో దర్శనమిస్తుంది. నవరాత్రులలో ఈరోజు చివరి రోజు. దుర్గదేవి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో మధ్యాహ్నం 1 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనమిస్తారు. ఈ రోజును విజయ దశమిగా జరుపుకుంటారు. ఈ సమయంలో అమ్మవారు చిద్రూపిణి, పరదేవతగా అలరారుతుంది. పరమేశ్వరుని అంకమును ఆసనముగా చేసుకుని, చేతిలో చెరకుగడతో, చిరుమందహాసంతో శోభాయమానమై ప్రకాశించే జగన్మాతను భక్తితో పూజించుకుంటారు. అనంత శక్తి స్వరూపిణి అయిన ఈ తల్లి శ్రీ చక్రవానికి అధిష్టాన దేవత. త్రిపురత్రయంలో తృతీయ దేవత. ఈరోజున శ్రీ రాజరాజేశ్వరిని ప్రసన్నం చేసుకోవడానికి కుంకుమార్చనలు, సువాసినీ పూజలు, శ్రీచక్ర అర్చనలు నిర్వహిస్తారు. వాహనాలకు, వ్యవసాయ పనిముట్లకు పసుపు, కుంకుమ బొట్లు పెట్టి పూలమాలలు అలంకరించి పూజలు చేస్తారు. శమీ వృక్షానికి పూజలు చేసి విజయానికి సూచికగా విజయదశమి పండగను ఆనందోత్సవాల మధ్యన జరుపుకుంటారు. ఈ రోజే కౌరవులపై పాండవులు యుద్ధములో విజయం సాధించారు. అందుచేత విజయదశమి నాడు శమీ వృక్షానికి పూజలు, ప్రదక్షిణలు చేసి క్రింది శ్లోకాన్ని పఠించుకుంటు సర్వత్ర విజయం సాధించాలని శమీ పూజ చేస్తారు. శమీ శమయతే పాపం, శమీ శత్రువినాసినీ అర్జునస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శినీ %మన పురాణాల ప్రకారం పాల సముద్రము నుంచి అమృత భాండము బయటపడిన రోజునే విజయదశమి చెబుతారు. శ్రేతాయుగంలో రావణాసురుని శ్రీరాముడు సంహరించిన రోజునే విజయదశమి రోజుగా పండుగ చేసుకుంటారు. ద్వాపర యుగంలో పాండవులు శమీ వృక్షానికి పూజ చేసి అజ్ఞాతవాసం తరువాత శమీ వృక్షం మీద ఉన్న తమ ఆయుధాలను తీసుకుని కౌరవులపై యుద్ధం చేసి విజయం పొందిన రోజును విజయదశమిగా జరుపుకుంటారు. ఈ రోజు రాజరాజేశ్వరి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ఎవరైతే పూజిస్తారో వారికి విజయాలు కలుగుతాయని దేవీపురాణంలో పేర్కొన్నారు. నవరాత్రులలో తుది పూజ విజయదశమి పూజ. అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరీ దేవి అష్టోత్తరంతో అన్ని పూజలు జరిపి, అమ్మవారికి ఎంతో ఇష్టమైన బూందీ, లడ్డుతో పాటు షడ్రసోపేతమైన పదార్థాలతో మహానివేదన చేస్తారు విజయదశమి రోజు విజయ ముహూర్తం అని ఏ పని తలపెట్టినా అది విజయవంతం అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కలశంతో పాటు అమ్మవారి మూర్తిని పెట్టి సామూహికంగా పూజలు చేసిన వారు దశమి రోజున భక్తిశద్ధలతో ఉద్వాపన పలికి, నిమజ్జనం చేస్తారు.



**విజయదశమి శుభాకాంక్షలతో**
**రవికమార్ సంతోజు**
**బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)**

# ధర్మం కోసం దేశం కోసం చేసే కృషి వెనక ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి

## రాష్ట్రీయ వానరసేన సహ వ్యవస్థాపకులు మందాడి శివారెడ్డి

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) భారతీయ సంస్కృతి, పౌర సమాజం యొక్క విలువలను సమర్ధించే ఆదర్శాలను ప్రోత్సహిస్తు హిందూ సమాజాన్ని బలోపేతం చేస్తు హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (అర్ఎస్ఎస్) ప్రధాన ధ్యేయమని మందాడి శివారెడ్డి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతు 1925 వ సంవత్సరంలో కేశవ్ బలీరాం హెడ్గేవార్ ఈ సంస్థను మహారాష్ట్ర లోని నాగపూర్లో విజయదశమి నాడు ప్రారంభించారని తెలిపారు. అలా మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్.ఎస్.ఎస్) నేటితో వంద ఏళ్లు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భంలో, రాష్ట్రీయ వానరసేన సహ వ్యవస్థాపకులు మందాడి శివారెడ్డి "ప్రజాప్రశ్నతో" తన అనుభవాలను పంచుకుంటు, స్వప్రయోజనలు, స్వార్థం, అవినీతి రాజ్యమేలుచున్న నేటి పరిస్థితులలో అన్యాక్రాంతం అవుతున్న దేవాలయ భూముల పరిరక్షణ ధ్యేయంగా తాము గత తొమ్మిది సంవత్సరాల క్రితం రాష్ట్రీయ వానరసేన అనే సంస్థను స్థాపించి అన్యాక్రాంతమైన దేవాలయాల భూములని పరిరక్షిస్తు దేవాలయాలను పునర్జీవించేల కృషి చేస్తున్నామని తెలిపారు. చిన్ననాటి నుండి తన విద్యాభ్యాసం అంతా శ్రీ సరస్వతి విద్యాపీఠంలో కొనసాగడంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తో విడదీయరాని బంధం ఏర్పడిందని తెలిపారు. అలాగే క్రమం తప్పక శాఖకు వెళ్ళేవాడినని, అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి, దేశభక్తే ఊపిరిగా జీవితంలో ముందుకు నడిపిస్తున్నానని తెలిపారు. ధర్మం కోసం, దేశం కోసం చేస్తున్న ప్రతి ఉద్యమం, కృషికి వెనుక ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి ఉందని తెలిపారు. భారతదేశపు ఆధ్యాత్మిక, నైతిక సంప్రదాయాలను పరిరక్షించడం ఆర్ఎస్ఎస్ ఆశయమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా భావిస్తుందని తెలిపారు. భారతజాతిని, భారత ప్రజలను భారతమాత రూపంగా భావించి వారిని సేవించటం, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను పరిరక్షించటం ఆర్ఎస్ఎస్ ఆశయమని ఉద్ఘాటించారు. ఆర్ఎస్ఎస్ అనుభంధ సంస్థలన్నింటినీ కలిపి సంఘ్ పరివార్ అని పిలుస్తారని భారతీయ మజ్దూర్ సంఘ్, భారతీయ కిసాన్ సంఘ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, వనవాసి కళ్యాణ ఆశ్రమం, స్వదేశీ జాగరణ మంచ్, ప్రజ్ఞా ప్రవాహ్, ఇతిహాస సంకలన సమితి, విద్యాభారతి, సంస్కార భారతి, సంస్కృత భారతి, అధివక్తా పరిషత్, పూర్వ సైనిక పరిషత్, భారతీయ జనతా పార్టీ, విశ్వ



హిందూ పరిషత్, రాష్ట్ర సేవికా సమితి సంఘ్ పరివార్ లో ముఖ్యమైనవి. ఆర్ఎస్ఎస్ తో పాటు ఈ సంస్థలన్నింటికి చాలా పెద్ద సంఖ్యలో సభ్యులున్నారని వివరించారు. ఆర్ఎస్ఎస సంస్థ అనేకానేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విపత్తులు సంభవించిన సమయంలో పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని నిరుపమానమైన సేవలందిస్తుందని తెలిపారు.

# కలెక్టర్ సారూ ప్రజల ప్రాణాలపై ఆర్ఎంపీల అధిక డోసులు..!!

**- ఎండీ, ఎంబిబీఎస్ లను మించిపోతున్న ఆర్ఎంపీ లు..**
**- వైద్య బృందానికి ఆర్ఎంపీ క్లినిక్లలో దర్శనమిచ్చిన మత్తు మందులు..**
**- ఆర్ఎంపీలపై నేటికీ చర్యలు చేపట్టని భద్రాద్రి జిల్లా డీఎంహెచ్వో..**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 29: కలెక్టర్ సారూ జూలూరుపాడు మండలంలోని కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు




అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతంలో కొందరి వైద్యం వికటించి చాలా మంది రోగులు పెద్దాసుపత్రుల పాలయ్యారు. ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాల్సిన వీరు అంతకుమించి చేస్తున్నారు. తమ క్లినిక్లలో బెడ్లు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. ఫలితంగా ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నష్టపోతున్నారు. యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించవద్దనే నిబంధన ఉన్నా. కొందరు ఆర్ఎంపీ లు ఇవేమీ లెక్క చేయడం లేదు. ఇంజక్షన్లు ఇచ్చి. జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో సుమారు 30 మంది ఆర్ఎంపీ, పీఎంపీలు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఇటీవల కొందరి క్లినిక్లపై వైద్య అధికారులు దాడులు నిర్వహిస్తే భయంకరమైన అధిక డోసుల మందులు గుర్తించారు వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన మరల ఆర్ఎంపీ లు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. జిల్లా వైద్య అధికారులు. తనిఖీలు కొంతకాలం కాకుండా నిత్యం కొనసాగిస్తేనే మేలు అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**- వైద్య శాఖ చర్యలు చేపట్టక పోవడం లో అంతర్యమేమిటి..!**

భద్రాద్రి జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం పలు ఆర్ఎంపి ప్రధమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండల కేంద్రంలోని కొందరు ఆర్ఎంపీల క్లినిక్లలో అధిక మొతాదు స్టేరాయిడ్, మత్తు మందులు. అబార్షన్ కిట్లు, ప్రజల ప్రాణాలకు ప్రమాదకర మందులు గుర్తించి అచర్య పోయారు. ఆర్ఎంపీలు వాడుతున్న అధిక డోసుల గురించి సుమారు నెల రోజులు కావస్తున్నా నేటికీ జిల్లా వైద్య శాఖకు సంబంధించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యులు, జిల్లా వైద్య అధికారుల కనుసన్నులలో వైద్యం నిర్వహిస్తున్నారా? లేకపోతే చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం డబ్బు బలమా? లేక రాజకీయ బలమా? అన్నది అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

**- ఎంబిబీఎస్ వైద్యులుగా మారుతున్న ఆర్ఎంపీలు.**

మండలకేంద్రంలోని కొందరు ఆర్ఎంపీలు ఎబిబీఎస్ డాక్టర్ల అవతారమెత్తి హద్దులు మీరుతున్నాయి. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ఎంబీబిఎస్, ఎండీ వైద్యులను మించి చికిత్స అందిస్తున్నారు. మెడిసిన్ చదివిన వారు ఇస్తున్న మందుల గోలీల కంటే కొందరు ఆర్ఎంపీలు ఇస్తున్న యాంటీబయటిక్స్ ఎక్కువ. వీరిపై ప్రజలకు ఉన్న గుడ్డి నమ్మకమే కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెస్తుంది. జ్వరం వచ్చిన, అనారోగ్యం పాలైన రెండు ఇంజక్షన్లు వేసి అవసరం లేకున్నా సెలైన్లు తోపాటు, యాంటీబయోటిక్స్ అంటగట్టి అందన కాడికి లాగుతున్నారు. కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావలసిన ఆర్ఎంపీలు మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వెంట నర్సింగ్ హెరీమ్ తరహాలో బెడ్లు వేసి మరీ వైద్యం చేస్తున్నారు.

# హెచ్ఎండీఏలో పరిపాలన వికేంద్రీకరణ

కన్సల్టెన్సీల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ను ఆహ్వానించింది. హెచ్ఎండీఏ విస్తీర్ణం భారీగా పెరుగుతుండటంతో పరిపాలనా సంస్కరణలు అనివార్యమయ్యాయి. ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు కాగా.. 10,526 చదరపు కిలోమీటర్లకు విస్తరించనున్నారు. జిల్లాలు 07 నుంచి 11కు, మండలాలు 70 నుంచి 104కు, గ్రామాలు 1032 నుంచి 1,359కు పెరగనున్నాయి. ఈ విస్తరణతో, పరిపాలనను పౌరులకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా హెచ్ఎండీఏ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. పరిపాలనా సౌలభ్యం కోసం మున్సిపల్ కార్పొరేషన్ (బల్దియా) తరహాలో హెచ్ఎండీఏను కొత్తగా జోన్లుగా విభజించనున్నారు.మొత్తం హెచ్ఎండీఏ ప్రాంతాన్ని అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల, ఆవల ఉండే విధంగా 16 డివిజన్లుగా (క్లస్టర్లుగా) విభజించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ప్రతి క్లస్టర్కు ఒక డైరెక్టర్ లేదా జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించనున్నారు. ఇప్పటికే పాలనా పరమైన పనులను వికేంద్రీకరించడానికి వీలుగా రెండు జాయింట్ మున్సిపల్ కమిషనర్ (జేఎంసీ) పోస్టులను ప్రభుత్వం కొత్తగా కేటాయించింది. ఇందులో ఓఆర్ఆర్ వరకు ఒక జేఎంసీ, ఓఆర్ఆర్ దాటి విస్తరించిన పరిధికి మరొక జేఎంసీ పర్యవేక్షిస్తారు. అనుమతులు, ఇతర పనులు ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారుల వద్ద కేంద్రీకృతం కాకుండా, జోన్/డివిజన్ స్థాయిలోనే అనుమతులు జారీ చేసే అధికారాన్ని డైరెక్టర్లు, జేఎంసీలకు బదిలీ చేస్తారు.ప్లానింగ్ అధికారులు, సీఈ, ఎస్ఈలతో కూడిన పూర్తిస్థాయి సిబ్బంది ప్రతి జోన్లో ఉంటారు. దీంతో ప్రజలు చిన్న పనుల కోసం ప్రధాన కార్యాలయం వరకు దూరం ప్రయాణించాల్సిన అవసరం తప్పుతుంది. ఈ అధికార వికేంద్రీకరణ ఎలా ఉండాలి, అనుమతుల పరిమితులు, అభివృద్ధి ప్రణాళికల తీరు, మాస్టర్ ప్లాన్-2050 లక్ష్యాలకు అనుగుణంగా మార్పులు ఎలా చేయాలి వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు హెచ్ఎండీఏ ఒక ప్రత్యేక కన్సల్టెన్సీని నియమించనుంది. ఈ నివేదిక ఆధారంగానే తుది ప్రణాళికను అమలు చేస్తారు.

# ఆటోవాలా గా ఎమ్మెల్యే అరవింద బాబు

**- ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం**
**- ఈనెల 4వ తేదీన భారీ ఆటో ర్యాలీ**



**నరసరావుపేట :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం పట్టణంలో ఆటో డ్రైవర్గా మారి, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కోసం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేయడానికి అక్టోబర్ 4 నుంచి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటీ) ద్వారా నిధులు జమ చేయనున్నాము అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ పథకం ద్వారా రూ.435 కోట్లతో డ్రైవర్లకు వాహన నిర్వహణ, బీమా, ఫిట్నెస్ సర్టిఫికెట్ వంటి ఖర్చులకు ఉపశమనం కల్పించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.10,000 నుంచి రూ.12,000 వరకు ఇచ్చింది, కానీ మేము దీన్ని రూ.15,000కి పెంచాము అన్నారు. ఇది మా మ్యానిఫెస్టో వాగ్దానాల్లో భాగం అని డాక్టర్ అరవింద బాబు పేర్కొన్నారు. పేదల సేవ కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ పథకం ద్వారా డ్రైవర్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది అని ఆయన ఉద్ఘాటించారు.పల్నాడు జిల్లా విషయానికొస్తే, జిల్లాలో దాదాపు 12,000 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. వీరిలో 10,500 మంది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు అని అన్నారు. వీరికి రూ.15.75 కోట్లు జమ కానున్నాయి అన్నారు. నరసరావుపేట మండలంలో 4,500 మంది దరఖాస్తు చేసుకోగా, కొందరు డ్రైవింగ్ లైసెన్స్ అప్డేట్ సమస్యల కారణంగా తిరస్కరించబడ్డారు అని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వార్డ్ సచివాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల లోపాలు, ఇంధన ధరల పెరుగుదల, ఫ్రీ బస్ స్కీమ్ వల్ల ఆదాయం 20-25% తగ్గడం వంటి సవాళ్లను డ్రైవర్లు ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక సహాయం దసరా పండుగ సమయంలో వారికి ఊరట కల్పిస్తుంది, అని డాక్టర్ అరవింద బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లలో 60% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారు ఉన్నారు అని అన్నారు. వీరందరికీ ఈ పథకం ద్వారా రూ.435 కోట్లు అందనున్నాయి అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి 'సూపర్ సిక్స్' కార్యక్రమాల్లో భాగంగా ఈ పథకం మరో మైలురాయి. డ్రైవర్లు తమ ఆధార్, ఆర్సి బుక్, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను సరిగ్గా అప్లోడ్ చేసుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ పథకం గ్రామీణ జిల్లాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొస్తుందని నమ్ముతున్నాం అని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

# పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

**- ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్**

**సిద్దిపేట** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పెద్దకోడూర్ గ్రామ శివారులోగల సాయుధ దళాల కార్యాలయంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు, మరియు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏఆర్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, కార్తీక్, ఆర్ఎస్ఐలు సాయిచరణ్, సాయి ప్రసాద్, నిరంజన్, అభిలాష్, పుష్ప, ఏఆర్ అధికారులు సిబ్బంది మరియు సాయుధ దళ పోలీసులు, పోలీస్ మోటారు వాహనాల చోదకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగతంగా నాపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత ఛాందస వాదులు విష ప్రచారం చేస్తున్నారు

**విజయవాడ** 2025 జూలైలో రాష్ట్ర హైకోర్టు, దళిత బిడ్డలు చదువుకునే చోట 228 మందికి ఒక బాత్ రూమ్ ఉందని పేర్కొంది. దానిపై దృష్టి పెట్టండని మేము అడగడం తప్పా ? కనీసం రోడ్లు ,డ్రైనేజీ కూడా దళిత కాలనీలలో లేవని ప్రశ్నించడం మేము చేసిన నేరమా ? ప్రభుత్వ దృష్టి దళితవాడల్లో గుడులు కట్టడానికి ముందు స్థానికంగా, బడుల మీద, మౌలిక వసతుల కల్పన మీద ఉండాలని చెప్పడం తప్పా ? టీటీడీ నిధులతో టీటీడీ నే స్వయంగా గుడులు కడితే అభ్యంతరం ఎవరికి ఉండదు. ?మేము లేవనెత్తిన సమస్యల్లా టీటీడీ నిధులతో కట్టే దేవాలయాలకు స్వయంగా ముఖ్యమంత్రి గారు ప్రమోషన్ చేసుకోవడం ఏంటి ? ఒక మతానికి పెద్ద దిక్కులా ముఖ్యమంత్రి మాట్లాడకూడదు. తాను ప్రకటించే నిర్ణయాలు అన్ని మతాలకు సమానంగా ఉండాలి. కూటమి ప్రభుత్వంలో, బీజేపీతో కలిసున్న సీఎం, మిగతా మతాలకు అభద్రతాభావం కలిగించకూడదు. మేమేదో హిందూ ధర్మానికి, హిందువులకు వ్యతిరేకులమని చూపించే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో మళ్లీ పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీపై, వ్యక్తిగతంగా నాపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత ఛాందస వాదులు విష ప్రచారం చేస్తున్నారు. హిందువులను కావాలని రెచ్చగొడుతున్నారు. పీఠాధిపతులతో తిట్టిస్తున్నారు. నా వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ఉద్దేశ్యాన్ని మత పిచ్చి ఆర్ఎస్ఎస్, బీజేపీ వాదులు ఆపాదిస్తున్నారు. మత రాజకీయాలు చేసి లబ్ది పొందేందుకు చేస్తున్నవి నీచ రాజకీయాలు. హిందూ ధర్మానికి, మతానికి, నేను గానీ కాంగ్రెస్ పార్టీ గానీ ఎంత మాత్రం వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ పార్టీ సర్వమత సమ్మేళనం. రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళం. ఒక మతానికి ఒక న్యాయం, మరో మతానికి అన్యాయం ఇది కాదు కాంగ్రెస్ సిద్ధాంతం. పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపితే, ?భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, ఇది ఘోర అపచారం అని, వెంటనే సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలని మొదట డిమాండ్ చేసింది నేనే. ప్రజల పక్షాన మా డిమాండ్ లో మంచిని వెతకకుండా, ?దానికి చంద్రబాబు సమాధానం చెప్పకుండా , కుహనా మేధావులతో మాట్లాడించడం సిగ్గుచేటని అన్నారు. ?ప్రజల కోసం మేము మాట్లాడితే, మతం కోసం ఆర్ఎస్ఎస్ , బీజేపీ మాట్లాడుతుంది . ఎవరు మత పిచ్చిగాల్లో, ఎవరు మత విద్రోహులో, విషం చిమ్మేది ఎవరో రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసు. టీటీడీని గుంజడం కాదు .. కూటమి ప్రభుత్వానికి దమ్ముంటే, ?మేము లేవనెత్తిన అంశాల మీద ప్రభుత్వ పరంగా సమాధానం ఇవ్వండని అన్నారు.

# బతుకమ్మ ఉయ్యాలలో, మహిళామణులు సయ్యాట



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ వేడుకల్లో మహిళామణులు అత్యధికంగా పాల్గొని సంస్కృతి,సాంప్రదాయాలు చాటుతున్నారు.బతుకమ్మ తెలంగాణకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో వేడుకలు నిర్వహించుకుంటున్నారు ఆడపడుచులు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఒకటవ వార్డ్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల పహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి తాళం తప్పకుండా పువ్వులపై పాటలు పాడుతూ ఒకే వరుసలో తాళం వేస్తూ అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా పసి పిల్లలు తో పాటు పెద్ద వాళ్ళు కూడా తరలివచ్చి మేము సైతం అంటూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఏడింటికి మొదలైన ఈ కార్యక్రమంరాత్రి వరకు అహ్లాదకరమైన వాతావరణంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లువెత్తింది.అనంతరం కృత్రిమంగా ఏర్పాటు చేసిన నీటి బావిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సంజీవ్, పద్మ, అంబిక, సబిత, భాగ్యమ్మ, మేరీ, అనితా, సరస్వతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత**



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**- ఎస్పీ మహేష్ బి. గితే**

**జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు,**

**సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈపూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లుమధుకర్, యాదగిరి, సి.ఐ లు కృష్ణ,నాగేశ్వరావు,మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామం కోసం గ్రామ ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు

**ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి తో మీ ముందుకు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా ప్రజలు ఆశీర్వదిస్తే**

**మాజీ వార్డు సభ్యులు నీరటి దేవేందర్.**







రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్).గ్రామం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని కవ్వ గూడ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామం కోసం నిరంతరం కృషి చేస్తానని కవ్వ గూడా గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకువెళ్తానని నీరటి దేవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని కవ్వ గూడా లో గురువారం నీరటి దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న నేపథ్యం లో రిజర్వేషన్ ప్రకారం ఎంపిటిసి గా సుల్తాన్ పల్లి కవ్వ గూడ గ్రామానికి ఎస్సి మహిళా రిజర్వేషన్ రావడం జరిగింది ఐతే ఎంపిటిసి అభ్యర్తిగా ఈ అవకాశం తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆశయం తో ఉన్నాను గ్రామస్తులు ఆశీర్వదించి నా తల్లి గారైన నీరటి బాలమణి కి అవకాశం ఇస్తే బాధ్యతయుతంగా పనిచేస్తానని కోరుతున్నాను. నేను మీలో ఒకడిగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథం తో ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తాను. నేను మీకు తెలుసు పార్టీలో చురుగ్గా పాల్గొన్న కార్యకర్త స్థాయి నుంచి గ్రామ యూత్ అధ్యక్షునిగా, మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం గ్రామంలో వార్డ్ మెంబర్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలియనివి కావు న్యాయవాదిగా జనచైతన్య సేవా ఫౌండేషన్ స్థాపించి తద్వారా అనేక సేవా కార్యక్రమాలు మండల స్థాయిలో నిర్వహించిన తీరు గ్రామంలో యువతను గ్రామ పెద్దలను అనుసరించే తీరు ఎటువంటి అవినీతి మచ్చలేని పేరు ఉన్న గ్రామపంచాయతీ వ్యవహారాల్లో మండల రాజకీయాల్లో మంచి పట్టున్న నేతగా రాజకీయంగా చురుగ్గా ఉండే వివిధ అంశాలు తన తల్లి గెలుపుకు కలిసొచ్చే సూచనలు కనిపించడంతో గ్రామ ప్రజల సూచన మేరకు తన కష్టాన్ని సేవా భావాన్ని గుర్తిస్తారని ఆశాభావంతో పోటీలో ఉండబోతున్నానని వివరించారు. త్వరలో టి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానానికి వివరించి బి ఫాం పొందాలని సూచనలో ఉన్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తగా గుర్తింపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని దేవేందర్ అన్నారు.

# వేంకన్న స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ లో అంగరంగ**

**వైభవంగా వెంకటేశ్వర పెరుమాళ్**

**ఆలయ బ్రహ్మోత్సవాలు**

**స్వామి వారి రథోత్సవంలో ఎమ్మెల్యే**

**శ్రీగణేష్,భారీ సంఖ్యలో భక్తులు**

**పాల్గొన్నారు**

**మాడవీధుల్లో గోవింద నామాలతో**

**స్వామి ఉత్సవ విగ్రహాలను**

**ఊరేగిస్తున్న అర్చకులు,సేవలో తడిసి**

**ముద్దయ్యనా భక్త మహాజనం**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ శివాజీ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన రథోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.దేవాలయం కమిటీ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం రథోత్సవం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ పుణ్యక్షేత్రం కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉండడం అదృష్టమని,ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని, నవరాత్రుల సందర్భంగా ఆలయ బ్రహ్మోత్సవాలను దేవాలయ అధికారులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.అదేవిధంగా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ రథోత్సవంలో గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, నాయకులు సంతోష్ యాదవ్,వెంకట్రాజు,శేఖర్ ముదిరాజ్,వందన,నాగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఓసీ పేదవాడికి అభయ హస్తం....

దారిద్ర్యరేఖకు కింద ఉన్న మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నింపే అభయ హస్తం ఎల్ఓసీ.వైద్య ఖర్చులకోసం ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన 7.5 లక్షల రూపాయల ఎల్ఓసీల అందజేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్. నియోజకవర్గంలోని మారేడ్ పల్లికి చెందిన పూజారి.కార్తికేయ పిల్లవాడికి 6 లక్షల రూపాయలు,పికెట్ రాంనగర్ కు చెందిన దేవరాజన్ కృష్ణవేణికి 1.5 లక్షల రూపాయల విలువగల ఎల్ఓసీ పత్రాలను బుధవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులకోసం నిమ్స్ హాస్పటల్ కు ఎల్ఓసీలను పత్రాలను అందజేశామన్నారు.అలాగే ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్లి ఆర్థికంగానష్టపోవద్దని,ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.వివిధ రుగ్మతలతో బాధపడుతున్న కార్తికేయ,కృష్ణవేణి త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# చరిత్రలో చిరంజీవి

# తరాలు మారినా నేటికీ ఆయనే స్ఫూర్తి

**విశ్వ విఖ్యాత నరుడు మన జాతిపిత**

**కాలాలు మారుతున్నా తరగని అభిమానం**

**వివాదాలు ఎన్ని ఉన్నా ఆయన మార్గమే శరణ్యం**

**అహింసా సిద్ధాంతానికి ప్రపంచ దేశాల్లో**

**పెరుగుతున్న ఆదరణ**

**నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి**

**సందర్భంగా " ప్రజా ప్రశ్న"ప్రత్యేక కథనం**



**వివాదాలు ఎన్ని ఉన్నా.. విశ్వవ్యాప్తంగా ఆయన ఆచరించిన అహింసా సిద్ధాంతానికి ఆదరణ పెరుగుతూనే ఉంది. భారతదేశం అంటే మహాత్మా గాంధీ.. గాంధీ అంటే భారతదేశం అన్న రీతిలో ప్రపంచ దేశాల్లో ఆయన బోధనలు స్ఫూర్తి నింపుతూనే ఉన్నాయి. మాటలు చెప్పడం కాదు. ఆచరణే కీలకమన్న ఆయన సూక్తి అన్నీ కాలాల్లోనూ.. అన్నీ వ్యవస్థలకు గొప్ప మార్గదర్శక సూత్రంగా పని చేస్తోంది. నేడు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరగనున్నాయి.**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పండ్లు ఉండే చెట్లకే రాళ్ల దెబ్బలు అన్నది సామెత. గతంలో లేదు గాని ఇటీవలి కాలంలో జాతిపిత మహాత్మా గాంధీ గౌరవాన్ని తగ్గించేవిధంగా సోషల్ మీడియాలో వివిధ సందేశాలు వస్తున్నాయి . అయినప్పటికీ ప్రపంచానికే మార్గదర్శక సూత్రం నేర్పించిన విశ్వనరుడు గాంధీజీకి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఏ మాత్రం తగ్గడం లేదు. భారతదేశ స్వాతంత్ర్యంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారు. స్వాతంత్రోద్యమం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో నాయకత్వం వహించిన గాంధీజీకే భారతదేశ ప్రజలు గుండెల్లో గుడి కట్టుకున్నారు. అలాగని మిగిలిన స్వాతంత్ర వీరుల త్యాగాలను ప్రజలు మరిచిపోలేదు. వారి జయంతి, వర్థంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి .

### ఆచరణే ఆయన తొలి సూత్రం :

మాటలు చెప్పడం కాదు...

ఆచరణే కీలకమన్నది మహాత్ముని ప్రధాన సూత్రం. పలు సందర్భాల్లో ప్రజలకు ఏదైనా సందేశం ఇవ్వాలనుకున్నప్పుడు ఆయన ఆచరించిన పిదపే వారికి చెప్పేవారు. ఆచరణ లేని సిద్ధాతాలు పనికిరావని, ఆచరణ పాటించని వ్యక్తుల వల్ల కూడా సమాజానికి ఉపయోగం లేదని ఆయన భావన. ఆయన జీవితాంతం ఆచరణ ప్రధాన సూత్రంగా జీవించాడు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా జాతిపితకు మంచి పేరు తెచ్చిన సూత్రాల్లో అహింసా సిద్ధాంతం ప్రధానమైనది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో విస్తరించి ఆయా దేశాల్లో స్వాతంత్ర్య ఉద్యమాల కాలంలో ఎన్నో పోరాటాలు జరిగినప్పటికీ భారతదేశంలో అహింసా సిద్ధాంతం ఆచరణతో ఆయన బ్రిటీష్ వారి మెడలు వంచారు.

### వివాదాలు ఎన్ని ఉన్నా.. ఆయన మార్గమే శరణ్యం :

జాతిపిత మహాత్మా గాంధీకి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఉన్నప్పటికీ ఆయనను ఆయన సిద్ధాంతాలను విమర్శించేవారు లేకపోలేదు.

అయితే జాతిపిత సిద్ధాంతాలకు ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకూ ఆదరణ పెరుగుతూనే ఉంది. దాదాపు అన్నీ ప్రపంచ దేశాల్లో మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ఆయన ఆచరణీయ విధానాలు పాఠ్యాంశాలుగా మారాయి. హింసా వాదం చెలరేగిన ప్రతి సందర్భంలోనూ జాతిపిత నిర్దేశించిన అహింసా సిద్ధాంతం తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. అమెరికా తొలి నల్లజాతి అధ్యక్షుడు మార్టిన్ లూథర్కింగ్కు స్ఫూర్తినివ్వడంలోనూ, దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యంలో కీలకపాత్ర పోషించి నల్ల సూరీడుగా పేరు పొందిన నెల్సన్ మండేలా మహాత్మా గాంధీయే నా గురువు అని ప్రకటించినా అది మహాత్ముని గొప్ప కాదు. ఆయన సిద్ధాంతాలు ఆచరణీయ విధానాలే అందుకు కారణం. జాతిపిత జన్మించి 150 సంవత్సరాలు దాటిన సందర్భంలో మరోసారి మనమందరం ఆయనను స్మరించుకుని నివాళులు అర్పిద్దాం. ఆయన సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకొచ్చి శాంతియుత సమాజం నెలకొల్పడంలో మనవంతు పాత్ర పోషిద్దాం.

## జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని సందర్శించిన మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ నరహరి IAS



మంథని( ప్రశ్న న్యూస్) గోదావరిఖనిలోని మాతంగి కాంప్లెక్స్ లో మాల సంఘం,టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ పరికిపండ్ల నరహరి IAS సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువొక్కటే మార్గమని సూచించారు.ఈ సూత్రాన్ని 100,150 సంవత్సరాల క్రితం పూలే దంపతులు,అంబేద్కర్ గార్లు తెలుసుకుని పాటించారు కాబట్టే ఈ సంఘ సంస్కర్తలుగా,రాజ్యాంగ నిర్మాతలుగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉన్న యువతకు ఇలాంటి లైబ్రరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని,ఇలాంటి లైబ్రరీల అవసరం ప్రస్తుతం చాలా ఉందని,రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతీ డివిజన్లో కూడా ఒక్కో లైబ్రరీని ఏర్పాటు చేయాలని సూచించారు.ఇలాంటి కమ్యూనిటీ లైబ్రరీ ఏర్పాటు ఆలోచన రావడమే గొప్ప విషయం అని,ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడం మరీ మరీ గొప్ప విషయం అని పరిషత్ అధ్యక్షులు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎరుకల లక్ష్మణ్ రావు, నిర్వాహకులను వారు అభినందిస్తూ లైబ్రరీ లో సమకూర్చాల్సిన పుస్తకాల కోసం 10 వేల రూపాయల భూరీ విరాళాన్ని అందజేశారు.మొదటి సారి లైబ్రరీ సందర్శనకు వచ్చిన నరహరి ని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో....జన విజ్ఞాన పరిషత్ ప్రధాన కార్యదర్శి జూపాక పోచం ,పెద్దపల్లి ఉద్యోగ సంఘం టీం జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేశం ,కోశాధికారి నరేష్ మాలసంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు,పట్టణ అధ్యక్షులు సోగ్గాల వెంకన్న,అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి,ముక్క సుదర్శన్,సంకే అశోక్ ,దావు రమేష్,పిట్టల వెంకటి అందుగుల లింగయ్య ,దాసరి రామస్వామి ,ఎరుకల లింగమూర్తి , పంజ అశోక్ , పర్ష వినేష్, దాసరి రమేష్ ,సంబోజు మల్లయ్య, దాసరి వెంకటేశ్వర్లు ,భూపెల్లి సుమిత్ ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే.

**- దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు**



మంథని( ప్రశ్న న్యూస్) దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్టణంలోని హనుమాన్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాతను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతుల ను సన్మానించారు .

## పండగపూట మహిళ కార్మిక కుటుంబాల పస్తులు .

**సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన.**



మంథని,( ప్రశ్న న్యూస్)మంథనిలో ప్రభుత్వ హాస్పటల్ మరియు మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు అనంతరం మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా లిసిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్లి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు బతుకమ్మ పండగ పూట మహిళా కార్మికులు పస్తులతో బతుకమ్మలను ఆడుకున్నారని కనీసం బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో ఉంచుకోనైనా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులుంచిన కాంట్రాక్టర్ పై మండిపడ్డారు అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి తొలగిస్తున్నారని వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా తొలగిస్తున్నారని కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు కార్మికులకు ఈరోజే వేతనాలు ఎకౌంట్లో పడాలని అప్పటిదాకా ఇక్కడి నుండి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు స్పందించిన పిఏ మంత్రిగారితో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలియజేయగా మంత్రిగారు వెంటనే స్పందించి పెద్దపల్లి డిసిహెచ్ తో మాట్లాడి ఈ రోజే కార్మికుల ఎకౌంట్లో వేతనాలు వేయాలని వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్యలి కార్మికులు శ్రావణ్ భరత్ చంద్రయ్య రామా దేవి పూర్ణిమ ఓదక్క కార్మికులు పాల్గొన్నారు

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ విజయదశమి శు భాకాంక్షలు తెలిపినారు. కమాన్ పూర్ లోని దుర్గా దేవి సన్నిధిలో ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బుధవారం ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా దుర్గ దేవిని వేడుకున్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు**




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దాసు కోరారు. ధర్పల్లి మండల కేంద్రంలో న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి దాసు ఈ సందర్భముగా మాట్లాడుతూ అన్నదాత రైతన్న, వరుణుడి కోపాగ్నికి, సర్వం కోల్పోయి ఆవేదన చెందుతున్నారని ఆయన తెలిపారు. చేతికొచ్చిన పంటలు చేజారిపోయి, పనికి రాకుండా పోయిందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిని, అధికారులను కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్లకు ఇందిరమ్మ పథకం ఆంక్షలు లేకుండా వర్తింపజేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరద బాధితులతో రాజకీయం చేయొద్దని, రైతు కూలీలకు అండగా నిలవాలని ఆయన కోరారు. బాలయ్య మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులదే అనే విషయాన్ని మర్చిపోకూడదని ఆయన అన్నారు. తెగిపోయిన రహదారులను యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయించాలని ఆయన ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ నాయకులు , ప్రజా సంఘాల నాయకులు అబ్దుల్, ప్రిన్స్ , వెంకటేష్, నారాయణ,వెంకటి, గంగాధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గత 25 ఏళ్లుగా సనాతన ధర్మ పరిరక్షణలో ప్రతాప రామకృష్ణ ముందంజ

- వేములవాడలో దసరా పండుగ సందర్భంగా "శమీ యాత్ర"
- హిందూ సంప్రదాయ పండుగలు మన ఆచార సంస్కృతులను ప్రతిబింబిస్తాయి
- భాజపా సీనియర్ నేత : ప్రతాప రామకృష్ణ



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో దసరా పండుగ వేడుకల సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం "శమీయాత్ర"




ను ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా ప్రతీ పండుగను భక్తి భావంతో, సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడ్లబండ్లు,బైక్‌లు,కార్లతో కూడిన ర్యాలీ పట్టణ వీధుల గుండా ఆకర్షణీయంగా కొనసాగింది. కాషాయ దళం ఊరేగింపుతో పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, "హిందూ సంప్రదాయ పండుగలు మన ఆచార సంస్కృతులను ప్రతిబింబిస్తాయి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పండుగలను సంప్రదాయ పద్ధతుల్లోనే నిర్వహించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోభాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్,రాష్ట్ర నేత కుమ్మరి శంకర్,రేగుల మల్లిఖార్జున్, సంటి అంజిబాబు,బండ మల్లేశం,వైభవ్ బాలరాజు, సంటి మహేష్,పట్టణ కమిటీ నాయకులు,మహిళలు, యువకులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశభక్తి - సేవకు ప్రతీక రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్-పుల్లారెడ్డి

**-వేములవాడలో ఘనంగా ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా వేములవాడ ఖండ పరిధిలోని బోయినిపల్లి ఉపఖండ, విలాసాగర్ ఉపఖండల్లో ఆదివారం గణవేశధారులతో స్వయంసేవకుల సాంగిక్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుల్లారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ"ఆరెస్సెస్ 100 ఏళ్ల గౌరవకరమైన మహోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. రాష్ట్ర నిర్మాణం, సాంస్కృతిక గౌరవం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవలకు ప్రతీకగా నిలిచిన సంఘం సమాజంలో దేశభక్తి, సేవాస్ఫూర్తికి ఆదర్శంగా నిలిచింది. సంఘం ప్రతిబింబించే ఐక్యత, సేవ, శక్తి విలువలను గౌరవించుకోవాలి. రాబోయే వందేళ్లు ఇంకా ప్రకాశవంతంగా భారతదేశానికి కీర్తి తేవాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శివయ్య, సభ్యులు నర్సింహ చారి, రవీందర్ రెడ్డి, పసికంటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## "సఫాయి మిత్రా సురక్ష షివిర్"లో ఉచిత వైద్య శిబిరం: సిఇవో



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సేవలు అందిస్తున్న కర్మచారీలు రెండు వేలకు పైచిలుకు.ఎనిమిది వార్డులుగా విస్తరించి ఉన్న బోర్డు.సుమారు రెండు



వందల ఎనభై ఐదు కాలనీలు, వందకు పైగా బస్తీలు ఉన్నాయి.వీటి పరిధిలో ప్రతి రోజూ రోడ్లు,చెత్త చెదారం తొలగిస్తూ వారి జీవితాలను పణంగా పెట్టి శ్రమ వోడ్చే కార్మికుల కోసం సరి కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్.ఈ నేపథ్యంలో నిన్న బుధవారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్.ఆయన మాట్లాడుతూ బోర్డు పరిధిలో ఉన్న పలు కాలనీలు,బస్తీల్లో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు అంటే అదికేవలం మా సఫాయి వాలా ఘనతే అని ఆయన అన్నారు.ఇంత పెద్ద బృహత్తరమైన కార్యక్రమాన్ని హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తలపెట్టడం గొప్ప విషయం అన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో నిత్యం నెల కొనే సమస్యలు చెత్త చెదారంతో ఫిర్యాదులు మొదలౌతాయి.వీటిని దశల వారిగా పరిష్కరించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదు, సాహసోపేతమైన నిర్ణయాలతో,సుతి మెత్తగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ ని సిఇవో మధుకర్ నాయక్ ప్రత్యేక అభినందించారు. అలాగే పలువురికి పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న వారికి ఆయన చెతుల మీదుగా పత్రాలను అందజేశారు. అయితే ఈ కార్యక్రమంలో సఫాయి వారాలు ఉదయాన్నే వారి విధులు పూర్తి చేసుకొని వైద్య శిబిరానికి తరలి వచ్చారు.ఈ శిబిరంలో వివిధ హోదాల్లో ఉన్న వైద్యులు పరిక్షలు చేయగా చాలా మందికి శ్వాస కోశ, హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉండడం,అల్సర్ తదితర సమస్యలతో బాధపడేవారికి వైద్యులు ఔషధాలు అందజేశారు.వీటిని నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని వారికి వివరంగా తెలియజేశారు.

**కంటోన్మెంట్ ప్రాంతం ప్రజలు..** నిత్యం సమస్యలతో పోరాడుతూ అహ్లాదకరమైన వాతావరణాన్ని బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు పంచుతున్న "సఫాయి కర్మచారీలకు"ఇదేమా సలాం అంటూ జై జైలు కొడుతున్నారు ప్రజలు. ఎనిమిది వార్డుల్లో ఎక్కడ ఏ సమస్యలు తలెత్తకుండా అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవలు అందిస్తున్న దఫేదార్,సిబ్బందికి,పారిశుద్ధ్యం పై ప్రతి రోజూ సూచనలు సలహాలు ఇస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నాను సిటిజన్స్.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ ఆషిక్ హుస్సేన్, హెల్త్ సూపరింటెండెంట్ మేడోజీ.దేవేందర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

**ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై సహించేది లేదు..



మలయాళ క్రేజీ హీరోయిన్ మహిమా నంబియార్ అందరికీ సుపరిచితమే. ఈ అమ్మడు ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించింది. అంతేకాకుండా తమిళంలోనూ స్టార్ హీరోల సరసన నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఇక మలయాళంలో 50కి పైగా చిత్రాల్లో నటించిన ఈ భామ వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. ప్రస్తుతం మహిమా నంబియార్ 'మందాడి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో సూరి హీరోగా నటిస్తుండగా.. టాలీవుడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో కనిపించబోతున్నాడు. స్పోర్ట్స్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మహిమా నంబియార్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ పలు హాట్ ఫొటోలు షేర్ చేస్తుంటుంది. అయితే గత కొద్ది కాలంగా ట్రోలింగ్ జరుగుతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, మహిమా నంబియార్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా స్పందిస్తూ..స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. "గత కొన్ని రోజులుగా కొంతమంది నా పేరుతో తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలతో ఫోటోస్ షేర్ చేస్తున్నారు. నా గురించి పూర్తిగా అవాస్తవాలను ప్రసారం చేస్తున్నారు. అలాంటి వదంతులను ఇప్పటివరకు సహిస్తూ వచ్చాను. నేను మీ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోను.. కాబట్టి నేను అదే గౌరవాన్ని తిరగి పొందాలనుకుంటున్నాను. పదే పదే పరువు నష్టం కలిగించే.. అగౌరపరిచే వ్యాఖ్యలు చేయడం బాధగా అనిపిస్తుంది. ఎవరు ఏమన్నా ఇకపై సహించేది లేదు. ఒకవేళ ఎవరైనా హద్దులు దాటి నాపై అసత్య ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. ఇదే నా చివరి హెచ్చరిక. హద్దులు దాటితే ఊరుకునేది లేదు.

## మరోసారి వార్తల్లో

# నిలిచిన దీపికా..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. సినిమాల్లో నటించాలంటే ఆమె పెట్టే కండీషన్లతో దర్శక, నిర్మాతలు వెనకడుగు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమెను ప్రభాస్ నటిస్తున్న "స్పిరిట్' 'కల్కి-2' చిత్రాల నుంచి తప్పించారు. అయితే 'స్పిరిట్' సినిమాలో ఇప్పటికే త్రిప్తి డిమ్రిని హీరోయిన్‌గా అనుకుంటున్నారని టాక్. అయితే తాజాగా హీరోయిన్ దీపికా చేసిన పనితో ఆమె గురించి మళ్లీ నెట్‌లో చర్చించుకుంటున్నారు. అదేంటంటే ప్రముఖ బాలీవుడ్ దర్శకురాలు, కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్‌ను దీపికా అన్‌ఫాలో చేసింది. ఫరా ఖాన్ కూడా దీపికాను అన్‌ఫాలో చేసింది. అయితే దీనికి కారణం లేకపోలేదు. ఇటీవల ఓ షోలో ఫరా ఖాన్ మాట్లాడుతూ.. దీపికా ఎనిమిది గంటల పర్కింగ్ అవర్స్ గురించి కామెంట్ చేసింది. 'ఆమె ఇప్పుడు పని చేసేదే 8 గంటలు. ఇక ఈ షోకు ఎలా వస్తారు. ఆమెకు అంత టైం ఎక్కడ ఉంది' అని ఫరా అన్నారు. దీంతో ఈ మాటలు సరదాగా అన్నప్పటికీ.. బాలీవుడ్‌లో చర్చకు దారి తీశాయి. దీంతో నటి ఫరాను అన్‌ఫాలో చేసినట్లు తెలుస్తోంది. ఫరా దర్శకత్వంలో దీపిక 'ఓం శాంతి ఓం', 'హ్యాపీ న్యూ ఇయర్' చిత్రాల్లో దీపికా ప్రదాన పాత్రల్లో నటించింది. ఈ రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య స్నేహం కొనసాగుతు వచ్చింది. అలాంటిది ఇప్పుడు వీరిద్దరు ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారు.




# ఓజి 2 వెనుక చాలా లెక్కలున్నాయ్



నిన్న మెగా ఫ్యామిలీ మొత్తం ప్రసాద్ ల్యాబ్స్ లో ఓజి చూసేసింది. చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, అకీరానందన్, సాయి తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ ఇలా కుటుంబ సభ్యులంతా ఏదో వేడుకకు వచ్చినంత సంబరంగా మూడు గంటలు థియేటర్లో గడిపేసి వెళ్లిపోయారు. మీడియాను అనుమతించలేదు కానీ సరిపడా కెమెరాలైతే షోకు ముందు వెనుకా వీడియో కవరేజ్ చేశాయి. ఆట పూర్తయ్యాక పవన్ కళ్యాణ్ అక్కడికి వచ్చిన వాళ్ళను ఉద్దేశించి ఓజి 2 ఉంటుందని ప్రకటించారనే వార్త ఫ్యాన్స్ లో ఎక్కడ లేని ఉత్సాహాన్ని తెచ్చింది. ఇటీవలే తమన్ ఒక ఇంటర్వ్యూలో ఓజి ఒక్క భాగంతో ఆగదని చెప్పిన సంగతి తెలిసిందే.సరే వినడానికి బ్రహ్మాండంగా ఉంది కానీ ఓజి 2 ఇప్పటికిప్పుడు వెంటనే పట్టాలు ఎక్కకపోవచ్చు. ఎందుకంటే దర్శకుడు సుజిత్ నెక్స్ట్ నానితో లాకైపోయాడు. ఈ వారంలోనే లాంచింగ్ అంటున్నారు కానీ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. కాకపోతే ప్యారడైజ్ అయ్యాకే రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది. పృథ్విరాజ్ సుకుమారన్ ఓ కీలక పాత్ర చేయబోతున్నట్టు ఆల్రెడీ టాక్ ఉంది. ఒకవేళ ఓజి 2ని హఠాత్తుగా మొదలుపెట్టాలంటే అవతల నాని సుజిత్ ని కొంత కాలం త్యాగం చేయాల్సి ఉంటుంది. కానీ ఈ ప్రాజెక్టు కోసమే వేరేవారికి కమిట్ మెంట్ ఇవ్వని నాని దానికి సుముఖంగా ఉండకపోవచ్చు, పవన్ వ్యక్తిగతంగా అడిగితే తప్ప. అయినా ముందసలు ఓజి 2 స్క్రిప్ట్ ఇంకా పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి. ఓజస్ గంభీర ముంబైకి రాకముందు జపాన్ లో ఏం చేశాడు, ఎలాంటి రక్తపాతం సృష్టించాడు, సాహోలో ఉన్న వాజి ప్రపంచానికి ఓజికి లింక్ ఏంటి లాంటి ప్రశ్నలు అన్నింటికీ సీక్వెల్ లోనే సమాధానం చెప్పాలి.

# హీరోయిన్

## డింపుల్ హయతీపై కేసు నమోదు

ప్రముఖ హీరోయిన్ డింపుల్ హయతీకి బిగ్ షాక్ తగిలింది. ఆమెపై ఫిల్మ్ నగర్లో కేసు నమోదైంది. పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదుతో హీరోయిన్పై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఆమె భర్తపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంట్లో పనిచేయించుకుని డబ్బులు ఇవ్వలేదని ఒడిశాకు చెందిన పనిమనిషి ఫిర్యాదు చేసింది. తన నగ్న వీడియోలు తీసేందుకు యత్నించారని పనిమనిషి ఆరోపిస్తోంది. హయతీతో పాటు ఆమె భర్త కూడా చిత్ర హింసలకు చేశారని పనిమనిషి ఫిర్యాదులో పేర్కొంది.



## చరిత్ర మార్చిన

# ఛత్రపతికి 20 ఏళ్ళు



సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం 2005. ప్రభాస్ ఇంకా పూర్తి స్థాయి మాస్ స్టార్ గా ఎదగలేదు. వర్షం బ్లాక్ బస్టర్ తర్వాత వరసగా రెండు ఫ్లాపులు అడవి రాముడు, చక్రం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. దీంతో పునఃపరిశీలనలో ఉన్న సమయమది. అదే టైంలో రాజమౌళితో సినిమా తీయాలని నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ తెగ ప్రయత్నిస్తున్నారు. మిత్రుడు కీరవాణి ద్వారా జరిపిన రాయబారం ఫలితమిచ్చింది. రచయిత విజయేంద్ర ప్రసాద్ ఎప్పుడో 1988లో రాసుకున్న ఒక మదర్ సెంటిమెంట్ కథని బయటికి తీశారు. దాన్ని ఇప్పటి ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ప్రభాస్ మాస్ ఇమేజ్ దృష్టిలో పెట్టుకుని రెడీ చేశారు. ఒక తల్లికి ఇద్దరు కొడుకుల్లో ఒకడు దూరమై మంచివాడిగా, ఇంకొకడు చెడ్డవాడిగా పెరుగుతాడు. ఈ ఫ్యామిలీ థ్రెడ్ ని వలసవాదం, మాఫియా, నేర సామ్రాజ్యం లాంటి ఎలిమెంట్స్ తో ముడిపెడుతూ అద్భుతమైన ట్రీట్ మెంట్ తో ఛత్రపతిని రాయించుకున్నారు.
అప్పటికే సినిమాల మీద ఆసక్తి తగ్గిపోయిన భానుప్రియ అమెరికా వెళ్లే ప్లాన్ లో ఉంటే రాజమౌళి పంతం మీద కథ విని తర్వాత మారు మాట్లాడకుండా సంతకం చేశారు. హీరోయిన్ గా శ్రేయని లాక్ చేసుకుని మెయిన్ విలన్ గా ప్రదీప్ రావత్ ని ఎంచుకున్నారు. కాట్రాజు పాత్ర కోసం సుప్రీత్ చాలా కష్టపడ్డాడు. కీరవాణి నుంచి అదిరిపోయే ట్యూన్స్ వచ్చేశాయి. ఎం రత్నం మాటలు తూటాల్లా కుదిరాయి. ఏడు నెలల్లో షూటింగ్ అయిపోయింది. అనుకున్న దానికన్నా బడ్జెట్ ఎక్కువయ్యింది. పదమూడు కోట్లు ఆ టైంలో ఎక్కువే. అయినా సరే బిజినెస్ ఆఫర్స్ క్రేజీగా వచ్చాయి. టేబుల్ ప్రాఫిట్స్ ప్రసాద్ గారిని ముంచెత్తాయి. సెప్టెంబర్ 30 థియేటర్లలో అడుగు పెట్టిన ఛత్రపతికి ముందు డివైడ్ టాక్ వచ్చింది. సెకండాఫ్ మీద కంప్లైంట్స్ వినిపించాయి. కానీ రెండు రోజుల తర్వాత సీన్ రివర్స్. ఒక్క అడుగు అంటూ కోట దగ్గర ప్రభాస్ చూపించిన పెర్ఫార్మన్స్, బీచ్ లో ఫైట్, హుషారైన పాటలు ఒకదాన్ని మించి మరొకటి అభిమానులతో పాటు మాములు మాస్ ప్రేక్షకులను సైతం ఊపేశాయి. 54 సెంటర్లలో వంద రోజులు ఆడటం రికార్డు. ఛత్రపతి వేసిన పునాదే

## కాంట్రావర్సీకి శుభం పలికిన

# కాంతార హీరో



గత రెండు రోజులుగా సోషల్ మీడియాని ఊపేసిన టాపిక్స్ లో కాంతార హీరో రిషబ్ శెట్టి హైదరాబాద్ ఈవెంట్ లో కన్నడలో మాట్లాడిన స్పీచ్ బాగా తిరిగింది. అంతో ఇంతో తెలుగు వచ్చినప్పటికీ అసలా భాషే రాదనే రీతిలో ప్రసంగించడం బ్యాక్ ఫైర్ అయ్యింది. కొందరు ఏకంగా బాయ్ కాట్ నినాదం తలకెత్తుకోవడంతో జరుగుతున్న డ్యామేజ్ గుర్తించిన రిషబ్ అనుకున్నట్టే విజయవాడ వేడుకలో దానికి చెక్ పెట్టేశాడు. తెలుగు కన్నడ భాషలు సోదరుల్లాంటివని, ఒక కన్నడిగుడు ఎప్పుడు ఇతర బాషలను ప్రేమిస్తాడని, తనకు ఎలాంటి వ్యత్యాసం లేదని, కేవలం పట్టు లేకపోవడం వల్లే పొరపాట్లు జరుగుతాయనే రీతిలో క్లారిటీ ఇచ్చేశాడు.అంతేకాదు జై హనుమాన్ లో నటించే సమయంలో తెలుగుని ఇంకా బాగా నేర్చుకుంటానని నిర్మాత మైత్రి రవిని ఉద్దేశించి చెప్పడంతో ఫ్యాన్స్ చప్పట్లు కొట్టారు. ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబునాయుడులకు సభా వేదికగా కృతజ్ఞతలు చెప్పిన రిషబ్ క్లుప్తంగా మాట్లాడ్డం గమనార్హం. కన్నడలో అయితే ఎక్కువ సేపు విశేషాలు పంచుకోవడానికి ఛాన్స్ ఉండేది కానీ మళ్ళీ వ్యతిరేకత మూటగట్టుకోవడం ఇష్టం లేక తెలుగుకే పరిమితం కావడం విశేషం. అంటే సోషల్ మీడియా ప్రభావం, అందులో జరిగిన ట్రోలింగ్ రిషబ్ శెట్టి దృష్టికి బలంగా వచ్చినట్టు ఉంది. ముంబైలోనూ దీని ప్రస్తావన తెచ్చారు. ఇంకొక్క రోజులో కాంతారా చాప్టర్ 1 ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. జీవోలు ఆలస్యం కావడంతో అడ్వాన్స్ బుకింగ్స్ లేట్ గా మొదలుపెట్టిన కాంతారా చాప్టర్ 1 టీమ్ రేపు రాత్రి టాక్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# స్పిరిట్ మూవీలో మలయాళీ కుట్టి..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ రాజాసాబ్. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రాన్ని త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురానున్నారు.మరోవైపు ఈ మూవీతోపాటు త్వరలోనే స్పిరిట్ ప్రాజెక్ట్ ను సైతం పట్టాలెక్కించేందుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో తాజాగా ఈ కు సంబంధించి క్రేజీ కామెంట్స్ నెట్టింట వినిపిస్తున్నాయి.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. త్వరలోనే రాజాసాబ్ మూవీ విడుదల కానుంది. మరోవైపు త్వరలోనే స్పిరిట్ మూవీ పట్టాలెక్కనుంది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ ఎంపిక చేయగా.. ఇప్పుడు మలయాళీ కుట్టి సైతం జాయిన్ కానుందట. ఈ లో ప్రభాస్ కు తండ్రిగా మెగాస్టార్ చిరంజీవి నటించనున్నారనే వార్త తెగ వైరలవుతుందియి. అయితే దీనిపై క్లారిటీ రాలేదు. ఇక ఇప్పుడు వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ లో కీలక పాత్ర కోసం మలయాళీ బ్యూటీ మడోన్నా సెబాస్టియన్ ను ఎంపిక చేశారట. గతంలో న్యాచురల్ స్టార్ నాని నటించిన శ్యామ్ సింగరాయ్ చిత్రంలో లాయర్ పాత్రలో అదరగొట్టింది మడోన్నా. ఆ తర్వాత లియో చిత్రంలో విజయ్ చెల్లెలిగా అలరించింది. ఇక ఇప్పుడు స్పిరిట్ మూవీలో భాగం కానున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. మలయాళంలో ప్రేమమ్ తో మంచి ఫేమ్ సంపాదించుకుంది మడోన్నా. తెలుగులో ప్రేమమ్ రీమేక్ లో నాగచైతన్యతో కలిసి నటించింది. అయితే అందం, అభినయంతో నటిగా మంచి మార్కులు కొట్టేసినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ఇక ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లో ఛాన్స్ రావడంతో ఈ బ్యూటీ దశ తిరిగినట్లే అని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు ప్రభాస్.

# యూనిక్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్

విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఆర్యన్'. డార్క్ అండ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్‌తో కలిసి విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది.

ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా తమిళం, తెలుగు భాషలలో విడుదల కానున్న ఈ చిత్ర టీజర్ మంగళవారం విడుదలైంది. ఒక థ్రిల్లింగ్ హత్య దర్యాప్తు, విష్ణు విశాల్ పాత్రను ఆసక్తికరంగా పరిచయం చేస్తూ ఈ టీజర్ ప్రేక్షకులను డార్క్ అండ్ ఇంటెన్స్ వరల్డ్‌ని తీసుకెళుతుంది. తనదైన శైలిలో విభిన్నమైన పాత్రతో విష్ణు విశాల్ ఆకట్టుకున్నారు. 34 నెలల విరామం తర్వాత విష్ణు విశాల్ ఈ శక్తివంతమైన టీజర్‌తో సోలో లీడ్‌గా కమ్ బ్యాక్ ఇచ్చారు. 'రాట్ససన్' విజయం తర్వాత, విష్ణు విశాల్ మరోసారి 'ఆర్యన్'లో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటించగా, సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్,అభిషేక్ జోసెఫ్ జార్జ్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. ఒక యూనిక్ ఇన్వెస్టిగేటివ్ యాక్షన్ థ్రిల్లర్‌గా దర్శకుడు ప్రవీణ్ కె దీన్ని తెరకెక్కించారు అని చిత్రయూనిట్ పేర్కొంది.



## అమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** దేవీ నవరాత్రి ఉత్సవాల పదోవ రోజు బుధవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. లక్ష్మీ గణపతి, శ్రీ స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శ్రీ సిద్ధిధా అలంకారంలో ఉన్న అమ్మవారిని విప్ ఆది దర్శించుకున్నారు.

## చొప్పదండి నియోజకవర్గానికి దసరా శుభాకాంక్షలు

- చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు : డాక్టర్ మేడిపల్లి సత్యం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన "ఈ పండుగ సందర్భంగా ప్రతి ఇంటిలో సంతోషం,ఆరోగ్యం, సమృద్ధిగా ఉండాలని, కుటుంబం,సమాజం ఒకే తరహా ఆనందంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను" అని వెల్లడించారు.

## సమజాభివృద్ధికి భగవంతుని ఆశీస్సులు ఎంతో అవసరం

- మాజీ మంత్రి : జి. రాజేశం గౌడ్
- వేములవాడ రాజన్న సేవలో మాజీ మంత్రి రాజేశం గౌడ్ దంపతులు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం మాజీ చైర్మన్, మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో వేదోక్త ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులతో మమేకమై ఆలయ పరిసరాలను వీక్షించిన ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాల కోసం అధికారులు చేపడుతున్న చర్యలను అభినందించారు. పవిత్రక్షేత్రాలను సందర్శించడం ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంపొందించే పనిలో కీలకమని, సమాజ అభివృద్ధికి దేవుని ఆశీస్సులు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ నేతల సన్మానం - దసరా పండగ శుభాకాంక్షలు

- విదేశాల్లోనూ తెలంగాణ సంస్కృతిని చాటిన ఎమ్మెల్యే సత్యం సేవా స్ఫూర్తి హర్షణీయం
- కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులు : వారాల నర్సింగం
- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ : ముదుగంటి సురేందర్ రెడ్డి



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** ఆస్ట్రేలియా దేశంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం పర్యటించి,తెలంగాణ సంస్కృతి-సంపదకు ప్రతీక అయిన పూల పండుగ (సద్దుల బతుకమ్మ) వేడుకల్లో పాల్గొని స్వదేశానికి విచ్చేసిన క్రమంలో కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులు వారాల నర్సింగం, డిసిఎంఎస్ ఉమ్మడి కరీంనగర్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను బోయినిపల్లి మండల కాంగ్రెస్ నేతలతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు వారాల నర్సింగం,సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లోనూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఎమ్మెల్యే సత్యం సేవా స్ఫూర్తి హర్షమీయమని కొనియాడారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి,నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఇదే స్ఫూర్తితో కొనసాగాలని,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటంలో దుర్గామాత దివ్యాశీస్సులు, సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాన్వాడ సింగిల్ విండో చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి,మాజీ సర్పంచ్ రామిడి శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య, సేవాదళ్ అధ్యక్షుడు మానాల నారాయణ, సొసైటీ డైరెక్టర్ బత్తిని తిరుపతి, మాజీ వార్డు సభ్యులు గంగాధర కిష్టయ్య, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు దొర గొల్ల దుర్గయ్య, మాల సంఘం అధ్యక్షుడు కొంపెల్లి వెంకటయ్య,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదు జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ అశోక్ కుమార్

- శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలి



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (అక్టోబర్ 1 నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు : ఎస్పీ అశోక్ కుమార్

- ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు




**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాధునిక గైనిక్ లేబర్ గదిని ప్రారంభించిన మెడిసిటీ ఆసుపత్రి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మహిళలకు సుఖవంతమైన ప్రసవం కావడానికి వీలుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన గైనిక్ లేబర్ గదిని మెడిసిటీ ఆసుపత్రిలో బుధవారం ఆసుపత్రి అధ్యక్షుడు, ప్రొఫెసర్ శివరామకృష్ణ, గైనకాలజీ హెచ్ఓడీ డా.కల్పనతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ప్రసవ సమయంలో కలిగే నొప్పిని నివారించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన లేబర్ అనల్జీషియా అనబడే నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలియజేశారు. గర్భవతి మహిళ ప్రసవ సయమంలో అనుభవించే అత్యంత భాదాకరమైన పురిటి నొప్పుల బాధను తగ్గించి తల్లిగా మారే మధుర క్షణాలను ఆనందమయంగా మార్చడానికి ఈ విధానం తోడ్పడుతుందన్నారు. అనంతరం గైనకాలజీ విభాగం లేబర్ వార్డులో ఏర్పాటు చేసిన విజయదశమి పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రొపెసర్ డా.మహేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపల్ డా.గీత, గైనకాలజీ విభాగానికి చెంది వైద్య విధ్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త వేధింపులను తట్టుకోలేక కొట్టి చంపిన భార్య



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** భర్త వేధింపులను తట్టుకోలేక భర్తను భార్య చంపిన సంఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మద్యానికి బానిసై నిత్యం డబ్బుల కోసం భార్యను వేధించడంతో పాటు పిల్లల్ని సైతం ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఆగ్రహానికి గురైన మహిళ భర్త కొట్టి చంపింది. స్థానికుల కథనం ప్రకారం మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో తన భార్య పిల్లలతో కలిసి శ్రీనివాస్ (45) నివాసముంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన శ్రీనివాస్ తన భార్య సావిత్రిని ప్రతి రోజు మద్యం సేవించి మానసికంగా, శారీకంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సైతం భార్యతో గొడవ పడగా భర్త వేధింపులు భరించలేని సావిత్రి కట్టెతో విచక్షణారహితంగా దాడి చేసింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐ ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపిన అనంతరం సావిత్రిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీ ఆడబిడ్డను సమాజంలో బంగారుతల్లి గా తీర్చిదిద్దాలన్నదే నా కర్తవ్యం

- ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత
- తూడి లచ్చన్న
- ఆడపిల్ల పుట్టిన ఇంటికి ఆనందం చేకూర్చే "ఆడపిల్ల
- బంగారు తల్లి పథకం" కు లచ్చన్న శ్రీకారం



గంగాధర (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న ఆధ్వర్యంలో నేడే విశిష్టమైన పథకం ప్రారంభం కానుంది. మార్చి 08, 2023 నుండి గ్రామంలో జన్మించిన ప్రతీ ఆడబిడ్డకు రూ.5,016లను దసరా కానుకగా అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దసరా పండుగ పర్వదినం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ పథకానికి శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ "ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి అదృష్టం,ఆనందం వసంతం. ఆడబిడ్డను చదివించి, ప్రోత్సహించడం సమాజపు కర్తవ్యం. గ్రామంలోని ప్రతి ఆడబిడ్డను సమాజానికి బంగారు తల్లిగా తీర్చిదిద్దాలన్నదే నా ఉద్దేశ్యం. చిన్నారుల భవిష్యత్తు కోసం ఇది నా తరపున ఒక చిన్న బహుమానం మాత్రమే. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయాలని సంకల్పించాను" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రజలందరూ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చి, ఆడపిల్లల అభ్యున్నతి కోసం కృషి చేయాలని తూడి లచ్చన్న పిలుపునిచ్చారు.

## ఆధ్యాత్మిక వేడుకలు సమాజానికి ఉత్సాహాన్ని - ఐక్యతను చేకూరుస్తాయి

- ప్రముఖ సామాజిక వేత్త : తూడి లచ్చన్న
- శ్రీ దుర్గా భవాని కమిటీకి రూ. 20,016 విరాళం



గంగాధర (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం,గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన దుర్గామాత ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రూ.20,016 నగదు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ, "ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించడం ద్వారా మన సమాజానికి ఉత్సాహాన్ని, ఐక్యతను కలిగిస్తాయి. యువతరం ఈ వేడుకల్లో భాగస్వామ్యమై భక్తి, సేవా పథంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని,దుర్గాభవాని కమిటీ సభ్యులను అభినందించారు. దుర్గామాత దివ్యాశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొలాలని,ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు లచ్చన్న సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, దుర్గామాత కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న బస్తీ వాసులు



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా చిలకలగూడ లో జై భవాని అసోసియేషన్ కటక సత్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపములో బస్తీ వాసులు,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాద,ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ఇష్టమైన పండుగ అని అన్నారు,పూలను పూజించే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ పండుగకు ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్స్ మరియు బస్తీ వాసులు మహిళ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు టాస్కా ఆసరా

**జగిత్యాల** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 35 వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 12 మంది సీనియర్ సిటీజేన్స్ మిర్యాల రాజన్న పెంబట్ల,తోట రాజాకిషన్,మోతె మదన్ మోహన్ రావు,ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ కే.లావణ్య,ఎలమిల్ల సత్తయ్య,వావిలాల రమాకాంత్,మహమ్మద్ జాఫర్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ శ్రీనివాస్,కొక్కుల ఆంజనేయులు,బట్టు లక్ష్మన్ రాజులను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు.

# బోయిన్ పల్లి మార్కెట్‌లో గుమ్మడి కాయుల అమ్మకాలపై నిషేధమా.?

- గుమ్మడికాయలు అమ్ముతున్న వ్యాపారులపై అధికారుల, పాలకుల వసూల్ దందా.?
- మార్కెట్ అధికారులు లంచం సేకరణపై వ్యాపారులు ఆగ్రహం
- గంజాయి అమ్మడం నేరం కానీ గుమ్మడికాయలు అమ్మడం కూడా నేరమేనా.?
- బోయిన్ పల్లి మార్కెట్లో వసూల్ రాజాలు అధికారులా.? పాలకులా.?
- పూర్తిస్థాయిలో విచారణ జరిపించి పాలకవర్గంపై అధికారులపై చర్యలు తీసుకోవాలి






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దసరా పండుగ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు నరదిష్టి,చెడు సోకకుండా ఉంటుందని విశ్వాసంతో ప్రధాన ద్వారం వద్ద గుమ్మడి కాయలను కడుతారు.అలాగే పలు ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలలోతో పాటు వాహనాలకు గుమ్మడికాయలతో పూజ చేస్తారు ఇలా అనేక రకాలుగా వాడుతుంటారు. కూరగాయలతో పాటుగా ప్రత్యేకంగా గుమ్మడి కాయలకు మంచి డిమాండ్ ఉంటుంది దానితో అధికంగా కొంటారు. గుమ్మడి కాయ పండుగపూట వంటలలో, ప్రత్యేకంగా పరంపరల వంటకాలలో వాడబడుతుంది. ఈ కాయ శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాల వంటి అనేక పోషక విలువలు కలిగి ఉండటం వల్ల ప్రజల్లో దీని డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.కానీ ఈ పవిత్రమైన సీజన్‌లో బోయిన్ పల్లి మార్కెట్‌లో వ్యవసాయ రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఆవేదనకరంగా ఉంది. మార్కెట్లో అధికంగా వస్తున్న గుమ్మడికాయల వాహనాలపై ఏదో ఒక సాకు చెప్పి మార్కెట్ చైర్మన్ ఆనంద్, సెక్రెటరీ వెంకన్న, సూపర్వైజర్ ఖాజా అని తెలిసిన వ్యక్తులు వ్యాపారులను బెదిరించి, నానా బూతులు తిడుతూ వారి వద్ద నుండి దాదాపు రూ.50,000 పైగానే లంచం సేకరించినట్లు రైతులు,వ్యాపారులు ఆరోపిస్తూ ఆవేదనతో గోడు వెళ్లబోసుకున్నారు. “మార్కెట్‌లో ప్రకృతి సహజంగా పండిన, పోషకాలతో నిండిన గుమ్మడి కాయలను అమ్మడం కూడా నేరమా.? ఇది గంజాయి, మత్తు పదార్థాలకు చెందిన కూరగాయా.? కష్టపడి పండించిన గుమ్మడి కాయల అమ్మకాన్ని ఇలా అడ్డుకోవడం, లంచం వసూలు చేయడం మాకు భయానకంగా ఉందని మా సంపాదన, మా కుటుంబ పండుగ ఖర్చులపై దాడి చేస్తున్నారని మేము భావిస్తున్నాం” అని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారులు ఈ ఘటనను ప్రజల స్వేచ్ఛను హననంగా, అసభ్య,అక్రమమైన చర్యగా పేర్కొంటూ, తక్షణమే మార్కెట్ అధికారులు పై పాలకమండలి పై ప్రభుత్వ కఠిన చర్యలు తీసుకోవాలని,మా డబ్బును తక్షణమే తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాంతీయంగా దసరా పండుగలో గుమ్మడి కాయల అమ్మకం రైతుల ప్రధాన ఆదాయ వనరు కాబట్టి, ఇలాంటి అక్రమ, దుర్వ్యవహారాలు రైతులపై నేరుగా మానసిక, ఆర్థిక పీడనను కలిగిస్తున్నాయి. స్థానిక వ్యవసాయ సంఘాలు, మార్కెట్ కమిటీకి వ్యతిరేకంగా ప్రజలు, రైతులు ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ వ్యవహార శైలి పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న ప్రభుత్వం మార్కెట్ కమిటీ ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లంచాలకు ఆశపడి వ్యాపారులను రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికే చాలావరకు ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు కొని పరిస్థితి నెలకొన్నది అధికారుల పాలకుల అవినీతితో కూరగాయల వ్యాపారం కూడా కనుమరుగైతే మరి ప్రజలు ఏమి తిని బ్రతకాలో ప్రభుత్వమే తెలపాలి ఇలాంటి అవినీతి అధికారులు పాలకులు ఉన్నంతవరకు ప్రజలకు కష్టాలు తప్పవు బోయిన్ పల్లి పాలక వర్గంలో చైర్మన్ అధికారుల ను అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపించి కమిటీ రద్దు చేయాలని అలాగే అవినీతికి పాల్పడ్డ అధికారులు వెంటనే ఉద్యోగం నుండి భారతరత్ చేయాలని పూర్తిస్థాయి విచారణ చేయాలని వ్యాపారస్తులు ప్రజలు కోరుతున్నారు.

# పాకిస్థాన్‌పై ఆపరేషన్ ఎందుకు ఆపారు?

## - కేంద్రాన్ని ప్రశ్నించిన ఒవైసీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ ప్రారంభించిన సైనిక చర్యలను మధ్యలోనే ఎందుకు నిలిపివేశారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. దేశమంతా ఒక్కతాటిపై నిలిచి, గట్టి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఆపరేషన్‌ను ఆపివేయడం వెనుక కారణమేంటని ఆయన నిలదీశారు. పహల్గాం దాడి జరిగినప్పుడు మీరే ప్రధాని అయితే ఏం చేసేవారని ఓ విలేకరి ప్రశ్నించగా, ఒవైసీ ఆ ప్రశ్నను సున్నితంగా పక్కనపెట్టారు. “సోదరా, అలాంటి కలలు కనే అలవాటు నాకు లేదు. నేను వాస్తవంలో ఉంటాను. మా లక్ష్యం కేవలం పదవులు చేపట్టడం కాదు” అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఆయన అసలు విషయానికి వస్తూ, పహల్గాం ఘటన తర్వాత పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు భారత్‌కు ఒక మంచి అవకాశం లభించిందని అన్నారు. “అదొక యుద్ధం లాంటి పరిస్థితి. అలాంటి సమయంలో ఆపరేషన్ ఎందుకు ఆగిపోయిందో నాకు నిజంగా అర్థం కావడం లేదు. దేశం మొత్తం గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారు? ఇప్పుడు పార్లమెంటులో కూర్చుని పీవోకేను స్వాధీనం చేసుకుంటామని మాట్లాడతారు” అంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న “మినీ స్విట్జర్లాండ్”గా పిలిచే పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక నేపాల్ జాతీయుడితో సహా 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ “ఆపరేషన్ సిందూర్” చేపట్టింది. పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది. సింధు జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడంతో పాటు పాక్ జాతీయులను వెనక్కి పంపింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్లతో భారత పౌర ప్రాంతాలపై దాడులకు దిగింది.

# పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతా

## - డీకేశి సీఎం కావాలన్నా వ్యాఖ్యలపై స్పందించిన సిద్దరామయ్య



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రిగా తమ గురువు డీకే శివకుమార్‌ను చూడాలని కుణిగల్ ఎమ్మెల్యే సహా పలువురు పార్టీ నేతలు డిమాండ్ చేయడంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. “నేను పూర్తి కాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతాను. వచ్చే ఏడాది మైసూరు దసరా ఉత్సవాల్లో పుష్పార్చన చేస్తాననే నమ్మకం కూడా ఉంది. అయితే, పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాను” అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. అంతకుముందు కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి డీకే శివకుమార్ చేసిన కృషిని పార్టీ అధిష్ఠానం గుర్తించాలని కోరారు. డీకే శివకుమార్ తన రాజకీయ గురువు అని, ఆయన సామాజిక సేవతో పాటు పాలనలోనూ తనదైన ముద్ర వేశారని అన్నారు. రాష్ట్ర పాలనా పగ్గాలను డీకేఎస్‌కు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ఓటర్లు కూడా ఇదే కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ దిశగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒకే దెబ్బకు రెండు పిట్టలు

## - బీఆర్ఎస్ స్థానిక వ్యూహమిదే




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటాలని యోచిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి. దీంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరపతి ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవడానికి కేటీఆర్ సిద్ధమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు.

### కవిత వ్యవహారంపైనా..

తన సోదరి కల్వకుంట్ల కవిత పార్టీ నేతలపై విమర్శలు చేయడంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కవిత ప్రభావం ఈ ఎన్నికల్లో ఉండకుండా ఉండేలా చూసుకోవాలని నేతలకు కేటీఆర్ ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఈ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచారం వరకూ నేతలను సమన్వయం చేసుకుంటూ వెళతానని, పార్టీ కోసం గత రెండేళు ్లగా పార్టీ కోసం బాగా పనిచేస్తున్న వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని నేతలను ఆదేశించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత..

మరొకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా అవలంబిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ కు అనుకూలంగా మారేలా నేతలు వ్యవహరించాలని కేటీఆర్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే కొన్ని సీట్లు అత్యధికంగా గెలిచి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఏంటో చెప్పాలని కేటీఆర్ నే త ల కు సూచించారు. తాను జిల్లాల వారీగా పర్యటిస్తానని, మరికొన్ని జిల్లాల్లో హరీశ్ రావు కూడా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరుపై బాకీ కార్డును కేటీఆర్ విడుదల చేశారు. ఈ బాకీ కార్డు ప్రతి ఇంటికి చేరేలా చూడాలని కేటీఆర్ నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలతో ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు కవితను దెబ్బతీసి పార్టీ క్షేత్ర స్థాయిలో బలంగా ఉందన్న విషయాన్ని తెలియజెప్పేలా వ్యవహరించాలని కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు.

# కరూర్ నగర్ తొక్కిసలాట ఘటన ఎఫెక్ట్

## - రాష్ట్ర పర్యటనలను వాయిదా వేస్తున్నట్లు విజయ్ ప్రకటన



**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్త పర్యటనలను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇటీవల విజయ్ కరూర్ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో టీవీకే ‘ఎక్స్’ వేదికగా ఒక ప్రకటనను విడుదల చేసింది. “తొక్కిసలాట ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన బాధ, దుఃఖం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో వచ్చే రెండు వారాల పాటు బహిరంగ సభ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం. పర్యటనలకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని మా అధినేత ఆమోదంతో తెలియజేస్తున్నాం” అని పార్టీ హెడ్ క్వార్టర్స్ సెక్రటరియేట్ ప్రకటించింది.

# మాతో పెట్టుకోవద్దు

## - పోలీసులకు ఐ బొమ్మ వార్నింగ్.







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం దేశవ్యాప్తంగా పైరసీ భూతం సినిమాలకు పెద్ద ప్రాబ్లమ్ గా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా పైరసీపై హైదరాబాద్ పోలీసుల మెరుపుదాడి నిర్వహించారు. దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠాను పట్టుకున్నారు తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు. ఈ కేసును ఛేదించిన సీవీ ఆనంద్ పైరసీ ముఠాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐ బొమ్మ వెబ్ సైట్ పై ఫోకస్ చేశామని, దాని వెనకున్న కేటుగాళ్లను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. అయితే తాజాగా ఈ ఘటనపై ఐ బొమ్మ వెబ్ సైట్ ధీటుగా సమాధానం ఇచ్చింది. తమ వెబ్ సైట్‌లో ఒక ముఖ్యమైన నోటీసును రిలీజ్ చేసింది. ఐ బొమ్మ మీద మీరు ఫోకస్ చేస్తే మేము ఎక్కడ ఫోకస్ చేయాలో అక్కడ చేస్తాం అని ఆ మెసేజ్ లో ఉంది. డిస్ట్రిబ్యూటర్స్ కు ప్రింట్స్ అమ్మిన తరువాత మీరు ఎం పట్టనట్టు కెమెరా ప్రింట్స్ తీసిన వాళ్ల మీద కాకుండా మీ ఓటీటీ రెవిన్యూ కోసం ఆలోచిస్తూ మా మీద ఫోకస్ పెట్టారని పేర్కొంది. అంతేకాక మరో సంచలన వ్యాఖ్యలు చేసింది. మా వెబ్ సైట్ ను బ్లాక్ చేస్తే మీ ఫోన్ నంబర్లు బయటపెడతాం అని వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని టార్గెట్ చేస్తే ఇండస్ట్రీకి పెద్ద షాక్ వస్తుందని పేర్కొంది. రూ. 5 కోట్ల యూజర్లను ఒకేసారి రివీల్ చేయగలమని హెచ్చరికలు జారీ చేసింది.అంతేకాక ‘మా టెలిగ్రామ్ గ్రూపులు, సబ్ స్క్రిప్షన్లు బహిర్గతం చేస్తామని, రూ. 5 కోట్ల మందికి పైగా యూజర్ల సమాచారం మా దగ్గర ఉంది. మీడియా, ఓటీటీ, హీరోలకూ షాకింగ్ వార్త రివీల్ అవుతుంది. ప్రతి యూజర్ ఫోన్ నంబర్ మా డేటాబేస్ లో నిక్షిప్తమై ఉంది. దేశం మొత్తంలో మా సపోర్ట్ ఉంది. మా వెబ్‌సైట్ బ్లాక్ చేస్తే – మీరే ఎక్స్ పోజ్ కు గురవుతారు. ఫ్యాన్స్ కు సీక్రెట్ గా ఉన్న హీరోల పేర్లు బయట పెడతామని పేర్కొంది. కొన్ని ప్రొడక్షన్ హౌజ్ లు, యూట్యూబ్ ఛానళ్లు ఉద్దేశపూర్వకంగా ఐ బొమ్మను తప్పుగా ప్రచారం చేస్తున్నాయని, తాము ఎలాంటి హ్యాకింగ్, ఫోన్ ట్రాకింగ్ చేయబోమని మరోసారి హామీ ఇచ్చింది. అలాగే తమది ఒక భారతీయ సైట్ అని, తెలుగు ప్రేక్షకులకు మాత్రమే అందుబాటులో ఉన్నామని ఐ బొమ్మ స్పష్టం చేసింది. హీరోలకు వందల కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చి భారీ బడ్జెట్ లు చూపించి సామాన్య ప్రేక్షకులపై ఆ ప్రభావం చూపుతున్నారని ఐ బొమ్మ మండిపడింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టు వైరల్ గా మారింది. దీనిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588